**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం:9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం:9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 12-02-2025 | సంపుటి : 11 సంచిక : 35 | పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే లక్ష్యం

**సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం**

**అందరూ కష్టించి ముందుకు సాగడం మన కర్తవ్యం**

**అధికారులతో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ**



అమరావతి,ఫిబ్రవరి11: సంపద సృష్టించి పేదలకు పంచాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. తను, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఎన్‌డిఎ లక్ష్యం ఇదేనని అన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. 'గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుకబడిపోయాం. నెమ్మదిగా ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నాం. ఆరు నెలల పాలనలో 12.94 శాతం వృద్ధి రేటు కనపడింది. ఫైళ్ల పరిశీలనలో వేగం పెంచాలి. వచ్చిన సమస్యలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించి నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదేదో కొంతమందిని ఎత్తిచూపడం కాదు.. వ్యవస్థ మెరుగుపడాలి. రేపటికి మన ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతోంది. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనను ప్రజలు అంగీకరించలేదు. మనపై విశ్వాసం పెట్టుకుని భారీ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఉండేది. ఒకట్రెండు కాదు.. ఇన్ని సవాళు ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. నిర్వీర్యమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకే ప్రజలు అధికార మిచ్చారు. పాలనా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేశాం. స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాలను నిర్దేశిరచుకున్నాం. 15 శాతం వృద్ధిరేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలి. అప్పులు కూడా తీర్చాల్సిన అవసరముంది. వనరులవే.. అధికారులూ వాళ్లే.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత కావాలని చంద్రబాబు అన్నారు. మంత్రులు, కార్యదర్శులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 5 నిముషాలు ముందుగానే వచ్చిన చంద్రబాబు మీటింగ్‌కు మంత్రులు, కార్యదర్శులు సరైన సమయానికి రాకపోవడంతో సీఎం సీరియస్ అయ్యారు. వారి కోసం 10 నిముషాల సేపు ఐదో బ్లాక్ లో వేచి ఉన్నారు. సమావేశాలకు సైతం సమయం పాటించకపోవటంపై సీఎం అందరికీ క్లాస్ తీసుకున్నారు. ఇక నుంచి ఈ తరహా వ్యవహారాలను సహించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ వర్క్ చేస్తూనే సమయ పాలన కూడా చేయాలని మంత్రులు, అధికారులకు సూచించారు.

## మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

**సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు**

**ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి11: శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. 21వ శతాబ్దం భారత్ దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నామని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ**




అమరావతి,ఫిబ్రవరి11: గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన

**ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం**

**పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి**




అమరావతి,ఫిబ్రవరి11: ఏపిలో రాజకీయపరిణామాలు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు. అంటే తన అనుయాయులు అంతా పవన్ వెంట నడవాలని ఓ రకంగా ఆదేశించినట్లే. అయితే ప్రజా రాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే.. జనసేనను బిజెపిలో విలీనం చేస్తారా అని వైకాపా నేత అంబటి రాంబాబు సెటైర్లు విసిరారు. ఈ క్రమంలో కూటమి భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ పుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్ట్రాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడులోని మధుర మీనాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్త్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రవణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది.

## బడ్జెట్ కసరత్తులో ఆర్థికమంత్రి కేశవ్ బిజీ

**కొత్త అయినా రాజకీయ అనుభవంతో కసరత్తు**

**గత ప్రభుత్వ తప్పులపై కన్నేసి అడుగులు**

అమరావతి,ఫిబ్రవరి11: కొత్తగా ఎపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్దం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇది తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఎపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన



మంత్రులు, , కారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా మంత్రి కేశవ్ కసరత్తు చేస్తు న్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బ్జడెటరీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు.. పయ్యావులను కోరారు.

## వైకాపా హయాంలో భారీగా మద్యం అక్రమాలు

**విజిలెన్స్ విచారణలో అన్నీ బయటపడతాయి**

**మద్యం డిపోలను తాకట్టుపెట్టి 25వేల కోట్లు అప్పు**

**అందులో 12వేల కోట్లు చెల్లింపులు చేసాం**

**మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చాం**

**ధరల పెంపు స్వల్పంగానే చేపట్టాం**

**ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

అమరావతి,ఫిబ్రవరి11: జగన్ ప్రభుత్వం మద్యం డిపోలను తాకట్టు పెట్టి తెచ్చిన అప్పుల్లో రూ.12వేల కోట్లు చెల్లింపులు చేశామని, మరో రూ.13వేల కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. 'వైకాపా హయాంలో పెద్ద ఎత్తున మద్యం అక్రమాలు జరిగాయి. జగన్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నాం.గతంలో నకిలీ బ్రాండ్లతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు జరిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 150 కొత్త మద్యం బ్రాండ్లను విక్రయిస్తున్నాం అని అన్నారు. మద్యం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడేది లేదు. అన్ని రకాల తనిఖీలు చేశాకే రాష్ట్రంలో మద్యం విక్రయాలు చేస్తున్నాం. ప్రస్తుతం ఏఈఆర్టీ ద్వారా బాటిల్‌కు రూ.10 పెంచాం. ఈ పెంపు ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల నుంచి రూ.150కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అదే సమయంలో రిటైలర్లకూ మార్జిన్ పెరుగుతుంది. త్వరలో నవోదయం కార్యక్రమం ద్వారా అక్రమ మద్యాన్ని అరికడతాం అని కొల్లు రవీంద్ర తెలిపారు. మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు.

## అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

**ఇంటి దగ్గర ఉంచి ప్రశ్నించడం సిగ్గుచేటు : అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

అమరావతి,ఫిబ్రవరి11: వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు.

# సంపాదకీయం

బుధవారం 12-02-2025

## సౌత్ ను కూడగడుతున్న రేవంత్...

దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. అంతర్జాతీయంగా భారత పరపతి పెరుగుతున్నప్పటికీ.. స్వదేశంలోనే వివక్ష రాజ్యమేలుతోంది. 'సొమ్మొకడిది సోకకడిది' అన్నట్లు.. దక్షిణాది రాష్ట్రాల నుండి అధికంగా లాభాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం.. కేటాయింపుల్లో మాత్రం ఈ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తోంది. అంతేకాదు, దేశం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎంతో త్యాగం చేసిన దక్షిణ భారతదేశంలో ఇప్పుడు జనాభా క్షీణిస్తోంది. ఇది, రాజకీయ ప్రాతినిధ్యంలోనూ దక్షిణాదికి నష్టం తెచ్చేలా ఉంది. జనాభా ఆధారంగా పార్లమెంటరీ సీట్ల పునర్విభజన గురించి కూడా రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉన్నాయి. అలాంటిది, జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షించడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నది రేవంత్ వ్యాఖ్యల్లో తెలుస్తోంది.తెలంగాణ లాంటి ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాలకు.. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాలకు.. బిజెపి పాలనలో లేని రాష్ట్రాలకు.. కేంద్ర బిజెపి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి అడుగుతున్న ప్రశ్న. తెలంగాణ వి1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం కారణంగా.. మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుతుందనే వాదన మధ్య.. ఈ ప్రయత్నంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం కుట్రలో భాగంగానే చూడాల్సి వస్తుంది. ఇలా, కేంద్ర విధానాలకు సంబంధించి దక్షిణాదిలో పెరుగుతున్న ఆందోళనలపై ఇటీవల కాలంలో దక్షిణాది రాష్ట్రాలు చర్చిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు, రేవంత్ వ్యాఖ్యల తర్వాత.. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి.. వాటి మధ్య ఎక్కువ స్వయంప్రతిపత్తి, సహకారం ఉండాలనే పిలుపు వస్తోంది.నిజానికి, జనాభా ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయి. దీని వల్ల, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదు. అందుకే, జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికీ 50% సీట్లు పెంచాలని సీఎం రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్, డైరెక్ట్‌గా ప్రధాని మోడీతోనే డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు ఎప్పటి నుండో నివేదికలు వెలువడుతున్నాయి దక్షిణాది రాష్ట్రాల్లో నియోజవర్గాలు తగ్గుతాయనే ఆందోళన పెరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా, దక్షిణాదితో పోలిస్తే ఎక్కువ లోక్‌సభ స్థానాలు, ఎక్కువ జనాభా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు వెళతాయి. అది ఉత్తరాదికి రాజకీయ ప్రయోజనాన్ని ఇస్తుంది. ఇక, కొత్త జన గణన తర్వాత జరగాల్సిన డీలిమిటేషన్ ప్రక్రియ, లోక్‌సభ నియోజకవర్గాలు తక్కువగా ఉండటం వల్ల జాతీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గిపోతుందనే భయం బలంగా ఉంది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల సీఎంలైన ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల కాలంలో పిల్లల్ని ఎక్కువగా కనాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఇద్దరు సీఎంలు చేసిన విజ్ఞప్తులకు కర్ణాటక, తెలంగాణ, కేరళల నుండి కూడా మద్దతు లభించింది.దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే పార్లమెంటులో? కేంద్ర నిధుల పంపిణీలో జనాభా సంఖ్యల ఆధారంగా ఇచ్చే పక్షపాత ధోరణిని విమర్శిస్తున్నాయి. అందుకే, జనాభాను పెంచే లక్ష్యంతో దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా పనిచేయడానికి చర్యలు కూడా తీసుకుంటున్నాయి. భారతదేశంలో వృద్ధాప్య జనాభా పెరగరడం, సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడాన్ని ఇటీవలి డేటా స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం, 2050 నాటికి, ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు పైబడి ఉంటారని తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో అయితే ఇది మరింత ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.సంవత్సరాలుగా, దక్షిణాది రాష్ట్రాలు వారి మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతున్నట్లు గమనించాయి. ఇది సాధారణ స్థాయి కంటే మరింత దిగువకు పడిపోవడంతో ఆందోళనలు పెరుగుతున్నాయి. సంతానోత్పత్తి జాతీయ సగటు రేటు 2.0 కాగా, తెలంగాణలో అది 1.8 గా ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో అది 1.7గా ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు 1.6 వద్ద జాతీయ సగటు 2 కంటే కొంచెం తక్కువగా ఉంది. సంతానోత్పత్తి రేటు 1.8 కంటే తక్కువగా ఉంటే సంబంధిత దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద ప్రభావం చూపుతుందని ముంబయ్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ కూడా చెబుతోంది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన స్థాయిలతో పోల్చితే గత కొన్నేళ్లుగా రాష్ట్రాలకు ఇచ్చిన డెవల్యూషన్ చాలా తక్కువగా ఉందని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడూ ఫిర్యాదు చేస్తూనే ఉన్నాయి. అలాగే, తక్కువ జనాభా, ఆర్థికంగా బలమైన దక్షిణాది రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణలో కూడా వాటా తక్కువగా ఉంది. అయితే, ఈ కొలమానాల్లో బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు కేంద్ర పన్నుల్లో ఎక్కువ వాటాను పొందుతాయి. నిజానికి, దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న19.6% జనాభా నుండి దేశానికి 30% కంటే ఎక్కువ ఉఆఖతో గణనీయమైన సహకారం అందిస్తున్నారు.దక్షిణాది రాష్ట్రాలు 11వ ఆర్థిక సంఘం కింద 21% వాటా కేటాయిస్తే.. అది, 15వ ఆర్థిక సంఘం కింద కేవలం 15.8%కి పన్ను పంపిణీలో తమ వాటాను తగ్గించాయి. డిమాండ్లు వస్తున్నాయిదక్షిణభారతరాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాయి. జనన నియంత్రణ చర్యల నుండి మహిళలకు విద్య అందించడం వరకు, జనాభా స్థిరీకరణలో దక్షిణ భారత రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

## బ్యాంకుల్లో అన్ క్లెయిమ్డ్ మనీ 78 వేల కోట్లు




ముంబై, ఫిబ్రవరి 11, దేశంలోని వివిధ బ్యాంకుల వద్ద వేల కోట్ల రూపాయలు నిరుపయోగంగా ఉంది. అంటే ఈ డబ్బుకు హక్కుదారుడు లేడు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో అత్యధికంగా క్లెయిమ్ చేయని డబ్బు నిల్వలు పేరుకుపోయాయి. దీంతో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విషయంలో ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, తద్వారా ఖాతాదారులను గుర్తించి, క్లెమ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. భారత ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరు తీసుకుని చేయని ఒకవేళ కోట్ల డబ్బును క్లెమ్ చేసుకోమంటూ పిలుపునిచ్చింది. భారత పౌరులు ఈ డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది.అసలు ఏంటి ఈ అన్ క్లెయిమ్డ్ మనీ చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి అది క్లెమ్ చేయకుండానే చనిపోతారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయం కొన్నిసార్లు తెలియకుండా ఉంటుంది. ఇక కొంతమంది రకరకాలుగా బ్యాంకుల్లో స్కీముల రూపంలో డబ్బులు కట్టి మధ్యలో వదిలేస్తారు. ఇంకా కొంతమంది బ్యాంక్ అకౌంట్లు క్లోజ్ చేయకుండా అలాగే వదిలేస్తారు. కానీ అందులో ఎంతో కొంత నగదు ఉండి ఉంటుంది. ఉద్యోగాలు చేసేవారైతే కంపెనీ మారినప్పుడల్లా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పాత బ్యాంక్ అకౌంట్ కి ఎంతో కొంత డిపాజిట్ చెల్లించి ఉంటారు. కానీ సరైన పద్ధతిలో బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేయని కారణంగా ఆ డిపాజిట్ అక్కడే ఉండిపోతుంది. ఇంకొంతమంది బ్యాంకులో లాకర్లు తీసుకొని దానికి ఫిక్స్ డిపాజిట్ చేసి అలాగే మర్చిపోతారు. ఇలా చాలా రకాలుగా ప్రజల డబ్బు బ్యాంకుల్లో 78 వేల కోట్ల రూపాయలు ఉండిపోయాయి. తాజాగా ఈ సొమ్మునంత లెక్కకట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బుకు సంబంధించిన యజమానుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.వివిధ బ్యాంకుల్లో జమ చేసిన ఈ అన్‌క్లెయిమ్ చేయని మొత్తం సంవత్సరం తర్వాత సంవత్సరం పెరుగుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ.39,264 కోట్లు ఉంటే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.48,262 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ఇది కాస్తా 78 వేల కోట్ల రూపాయలు చేరింది. తన ప్రచారం కింద, బ్యాంకుల్లో గరిష్ట మొత్తంలో డబ్బు జమ అయ్యే ఎనిమిది రాష్ట్రాలపై రిజర్వ్ బ్యాంక్ ఫోకస్ పెట్టింది. కేంద్ర బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం, క్లెయిమ్ చేయని డబ్బులో ఎక్కువ భాగం తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్‌లోని బ్యాంకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే క్లైయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.సింపుల్‌గా కింద ఉన్న ఆర్‌బీఐ వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేస్తే మీకు విషయం సగం అర్థమవుతుంది. వెబ్‌సైట్ లో మీ మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పాన్ నెంబర్ ఇచ్చి మీకు సంబంధించిన డబ్బులేమైనా బ్యాంకుల్లో ఉండిపోయాయని చెక్ చేసుకునే అవకాశం ఉంది. మీ డబ్బులు మాత్రమే కాదు మీ తాతలు, ముత్తాతలు ఎవరైనా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి మీకు తెలియకుండా అలాగే బ్యాంకుల్లో మీ డబ్బు ములుగుతుందేమో కూడా చూసుకోవచ్చు.అప్పట్లో తాతలకు, ముత్తాతలకు పాన్ కార్డు లేదు కదా అనే అనుమానం మీకు రావచ్చు. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ కార్డుతో పాటు, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ నెంబర్ ఇలా ఏదో ఒక ఆధారం ద్వారా ఆ వ్యక్తి డిపాజిట్లకు సంబంధించిన వివరాలను ఇస్తుంది. అయితే ఇది కేవలం బ్యాంకుల్లో బ్లాక్ అయిన ఆన్ క్లెయిమ్డ్ మనీ గురించి మాత్రమే వర్తిస్తుంది.

## కుంభమేళలో 300 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్




లక్నో, ఫిబ్రవరి 11, సంక్రాంతి పండుగ రోజు నుంచి మహా కుంభమేళా మొదలైంది. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. భారీ ట్రాఫిక్ జామ్‌ల కారణంగా మహా కుంభమేళాకు వెళ్లే వేలాది మంది భక్తులు రహదారులపై తిండి నీళ్లు లేక నానాయాతన పడుతున్నారు. మీడియా నివేదికల ప్రకారం, నిలిచిపోయిన వాహనాల క్యూ 300 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నట్లు తెలుస్తోంది. వసంత పంచమి నాడు అమృత స్నాన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మరణాల తరువాత ఇప్పుడు కుంభమేళాలో జనసమూహం తగ్గవచ్చని ఊహాగానాలు వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి దీనికి విరుద్ధంగా కనిపిస్తోందిజ ఎందుకంటే ప్రతిరోజూ లక్షలాది మంది పవిత్ర స్నానం కోసం ప్రయాగ్‌రాజ్ వైపు వెళుతున్నారు.ట్రాఫిక్‌ను నియంత్రించడం కష్టమని భావించిన పోలీసులు, యుపి, పొరుగున ఉన్న మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సమాచారం ప్రకారం.. "ఈ రోజు ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లడం అసాధ్యం ఎందుకంటే 200-300 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఉంది" అని పోలీసులు తెలిపారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రద్దీ కారణంగా ఈ జామ్ ఏర్పడిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రేవా జోన్) సాకేత్ ప్రకాష్ పాండే తెలిపారు. కొన్ని రోజుల్లో పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని, ప్రయాగ్‌రాజ్ పరిపాలన సమన్వయంతో మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నట్లు ఆయన అన్నారు. "వాహనాలు 48 గంటలుగా నిలిచిపోయాయని చెబుతున్నారు. 50 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేయడానికి దాదాపు 10 నుండి 12 గంటలు పడుతోంది." అని ట్రాఫిక్‌లో చిక్కుకున్న ఒక వ్యక్తి తెలిపారువారణాసి, లక్నో, కాన్పూర్ నుండి ప్రయాగ్‌రాజ్ వెళ్లే మార్గాల్లో 25 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కుంభమేళా జరుగుతున్న నగరం లోపల కూడా దాదాపు ఏడు కిలోమీటర్ల పొడవునా జనసందోహం నెలకొంది. ఢిల్లీ, ముంబై, రాజస్థాన్, గుజరాత్ మొదలైన రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు రద్దీలో చిక్కుకున్నారు. అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ.. జాతర స్థలానికి పెద్ద సంఖ్యలో వాహనాలు చేరుకోవడమే ఈ జామ్‌కు కారణమని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి, ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్‌ను మూసివేశారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే ప్రయాగ్‌రాజ్ జంక్షన్ మూసివేశారని ప్రచారం జరుగుతుంది. ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ వెలుపల భారీ రద్దీ కారణంగా, ప్రయాణీకులు స్టేషన్ నుండి బయటకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని దానిని మూసివేయాలని నిర్ణయించినట్లు రైల్వే అధికారి కుల్దీప్ తివారీ తెలిపారు.ఇతర రాష్ట్రాల నుండి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే ప్రయాణికులు భయపడవద్దని రైల్వేలు స్పష్టం చేశాయి. మహా కుంభమేళా దృష్ట్యా, సాధారణ , ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్ నగరంలో సంగం స్టేషన్‌తో సహా మొత్తం 9 రైల్వే స్టేషన్లు ఉన్నాయి. దీనితో పాటు ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ మినహా మిగిలిన ఎనిమిది స్టేషన్ల నుండి రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నట్లు రైల్వే స్పష్టం చేసింది

## బీసీ కార్డుతో వస్తున్న గులాబీ నేత

మెదక్, ఫిబ్రవరి 11, )బీసీ కులగణన అంశాన్ని అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోందట బీఆర్ఎస్.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ..చట్టపరంగా కుదరకపోతే..పార్టీ పరంగా ఇస్తామంటూ చెప్తోంది. అయితే కులగణన ప్రక్రియనే సరిగ్గా జరలేదని..రీసర్వే చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. బీసీ జనాభాను ఐదున్నరశాతం తగ్గించారని, దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చూపించారని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు.ఇదే అంశాన్ని హైలెట్ చేయాలని ఫిక్స్ అయిందట గులాబీ పార్టీ. అందుకే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీ నేతలతో వరుసగా భేటీ అవుతూ..కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను తప్పిందని ఎక్స్‌పోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా కామారెడ్డి వేదికగా బీసీ సభ నిర్వహించి..సమరం శంఖం పూరించబోతుందట. ఈ సభకు గులాబీ దళపతి కేసీఆర్ హాజరు కాబోతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కులగణనతో తమకు ఎంతో మైలేజ్ వస్తుందని హస్తం పార్టీ నేతలు భావిస్తే.. అంతా తప్పుల తడక అని ప్రతిపక్షాలతో పాటు బీసీ సంఘాలు గళమెత్తుతున్నాయి. దీంతో రాజకీయమంతా బీసీ జనాభా చుట్టే తిరుగుతోంది. కులగణన, బీసీ రిజర్వేషన్ల అంశాలు ప్రతిపక్షాలకు అస్త్రంగా మారాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బీసీ కులగణను పొలిటికల్ ఎజెండాగా మార్చుకుంటుంది.కులగణన సర్వే రిపోర్ట్ ఓ చిత్తు కాగితంతో సమానమని, ఈ మాట కాంగ్రెస్ ఎమ్మెల్సీనే స్వయంగా చెప్పారని రేవంత్ సర్కార్‌ను కార్నర్ చేస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ బీసీ నేతలతో సమావేశమై చర్చించారు. కులగణనపై సాకులు చెప్పొద్దని..రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు.అయితే ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గమనిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..బీసీ కులగణన అంశంతోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. అదే కామారెడ్డి వేదికగా బీసీ రిజర్వేషన్లు, కులగణన అంశంపై పోరు మొదలు పెట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. ఈ నెలాఖరులో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది కారు పార్టీ.కామారెడ్డి బీసీ ఆందోళన సభకు అధినేత కేసీఆర్ హాజరవ్వనున్నారని, అక్కడి నుంచే ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై సమర శంఖం పూరిస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అన్నీ గంభీరంగా గమనిస్తున్నానని, తాను కొడితే మాములుగా ఉండదని చెప్పిన కేసీఆర్..కామారెడ్డి నుంచి సింహగర్జన స్టార్ చేయనున్నారట.సభ పెడితే బీసీ కులగణనపై నిరసన తెలపడంతో పాటు..కేసీఆర్ రంగంలోకి దిగితే స్థానిక సంస్థల్లో పార్టీకి లాభం చేకూరుతుందని కేటీఆర్ సహా ముఖ్యనేతలంతా భావిస్తున్నారట.

## బీరు బాటిల్‌పై రూ.10 వడ్డన..

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ఫిబ్రవరిలోనే ఎండలు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకుపైగా నమోదువుతున్నాయి. విద్యుత్ వినియోగంపెరిగింది. ఇలాంటి తరుణంలో మందు బాబులు చల్లటి బీర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనె రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు షాక్ ఇచ్చాయి. మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.వాతావరణంలో మార్పులతో ఈసారి ఫిబ్రవరిలోనే భానుడు భగ్గుమంటున్నాడు. వేడి, ఉక్కపోత పెరుగుతోంది. దీంతో ఫ్యాన్లు, కూలర్ల వినియోగం పెరిగింది. ఈ తరుణంలో శీతల పానీయాల అమ్మకాలూ ఊపందుకున్నాయి. ఇక మందుబాబులు చల్లని బీర్లు కోరుకుంటున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలుమందు బాబులకు షాక్ ఇచ్చాయి. ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి.



ఏపీలో రూ.99 అమ్మే బ్రాండ్, బీరు మినహా మిగతా అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలను పెంచింది ఎక్సైజ్ శాఖ, విదేశీ తయారీ మద్యం, విదేశీ మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ విధించనుంది. రిటైల్ విక్రాయాల మార్జిన్‌ను ఇటీవల 14.5 శాతం నుంచి 20 శాతానికి పెంచిన ప్రభుత్వం తాజాగా మళ్లీ పెంచింది.తాజాగా ఏపీలో మద్యం ధరలు ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు ఎక్సైజ్ శాఖమిషనర్ నిశాంత్‌కుమార్‌తెలిపారు. ధర రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు జరుగుతున్న అసత్య ప్రచారం నమ్మొద్దని కోరారు.బ్రాండ్, సైజ్‌తో సంబంధం లేకుండా ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు పేర్కొన్నారు. రూ.99 లిక్కర్, బీర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని వెల్లడించారు. కొత్త ధరలను మద్యం షాపులన్నీ ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ పెంపు నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు.ఇక తెలంగాణలో బీర్ల ధరలు పెంచుతూ ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ధరలు పెంచాలని తయారీ కంపెనీలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. అయితే గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏడాదిగా వాయిదా వేస్తూ వచ్చాయి. చివరకు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. బీర్లపై 15 శాతం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మంగళవారం(ఫిబ్రవరి 11)నుంచే అమలులోకి వస్తాయి. జస్టిస్ జైస్వాల్ కమిటీ సిఫారసుల మేరకు ధరలు పెంచారు. దీంతో రేపటి నుంచి అన్ని బ్రాండ్ల బీర్ల ధరలు 15 శాతం పెరగనున్నాయి.

## సమ్మర్ లో నీటి కష్టాలు తప్పవా

హైదరాబాద్, ఫిబ్రవరి 11, సమ్మర్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరవాసులను నీటి కష్టాలు వెంటాడుతాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఉంటుంది. ఆసారి కూడా సమ్మర్‌లో నేటి కష్టాలు తప్పేలా లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గాయి. గ్రేటర్ పరిధిలో అవుటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరులశాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మీటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా.. 33 ప్రాంతాల్లో భూగర్భజలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా.. మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. జనవరి చివరి నాటికి నగరంలో సగటున 9.46 మీటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శివారు ప్రాంతాల్లో మాత్రం భూగర్భ జలాలు పెరిగాయి. మెయిన్ సిటీలో మాత్రం గణనీయంగా తగ్గాయి. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు. రికార్డు స్థాయిలో కూకట్‌పల్లి ప్రాంతంలో 25.9 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. ఆ తర్వాత స్థానంలో 24.71 మీటర్ల లోతుతో మల్కాజిగిరి రెండో స్థానంలో ఉంది. 20.08 మీటర్లతో ఎస్సార్ నగర్ మూడో స్థానంలో ఉంది.ఈ ప్రాంతాలతో పాటుగా.. ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్‌లలో పదిమీటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే ఇంత లోతున భూగర్భ జలాలు ఉంటే.. ఎండలు ముదిరితే మరింత లోతుకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు. వీటిని బట్టి ఈసారి నగరవాసులకు నీటి కష్టాలు తప్పేలా కనిపించడం లేదని చెబుతున్నారు.



# ఉపఎన్నికలకు సిద్ధమౌతున్న పార్టీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల స్టోరీ క్లైమాక్స్‌కు చేరినట్లే కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి..కాంగ్రెస్ గూటికి చేరిన జంపింగ్ ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తోంది కారు పార్టీ. అందులో భాగంగానే సుప్రీంకోర్టులో వరుస విచారణలు జరుగుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ టైమ్ కావాలంటూ గడువు కోరడంతో ఇప్పటికే ఓసారి సీరియస్ అయింది. రీజనబుల్ టైమ్‌పై మరోసారి అసెంబ్లీ స్పీకర్‌పై ప్రశ్నలు కురిపించింది.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారి ఇప్పటికే పది నెలలు పూర్తయ్యింది. అయినా స్పీకర్ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో..పది నెలల సమయం రీజనబుల్ టైమ్ కాదా అని క్వశ్చన్ చేసింది సుప్రీంకోర్టు. ఆ తర్వాత మిగతా విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ మాత్రం నెక్ట్ హియరింగ్‌లో సుప్రీంకోర్టు ఫైనల్ జడ్జిమెంట్ ఇస్తుందని భావిస్తోంది. ఆ పది మంది ఎమ్మెల్యేలపై వేటు పక్కా..ఉప ఎన్నికలు కూడా ఖాయం అంటూ ధీమాతో ఉంది.చట్ట ప్రకారం స్పీకర్ నిర్ణయాధికారానికి కాల పరిమితి లేదు. అందుకే ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్‌లో పెడుతూ వస్తున్నారు స్పీకర్. అయితే గతంలో సుప్రీంకోర్టు జోక్యంతో చాలా రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే రిపీట్ కాబోతోందా అన్న చర్చ సాగుతోంది.అటు ఫిరాయింపుదారులపై వేటు పడుతుందని..ఉప ఎన్నికలకు రెడీగా ఉండాలంటూ క్యాడర్‌కు ఇప్పటికే పిలుపునిచ్చారు. మాజీమంత్రి కడియం శ్రీహరి లేటెస్ట్ కామెంట్స్ చూస్తే..ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా ఉప ఎన్నికలకు మానసికంగా సిద్ధమవుతున్నట్లే కనిపిస్తోంది. దీంతో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారా..లేక సుప్రీంకోర్టు నిర్ణయం కోసం వేచి చూస్తారా అన్నది ఆసక్తి రేపుతోందిబీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి సుప్రీంకోర్టు విచారిస్తోంది.అయితే స్పీకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించే అవకాశం ఉందా..అందుకు రాజ్యాంగం నిబంధనలు ఒప్పుకుంటాయా అన్నదే చర్చనీయాంశం అవుతోంది. నిర్ణీత సమయంలో అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానాలు ఆదేశించవచ్చా? లేదా? అన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి.గతంలో మణిపూర్ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మహారాష్ట్ర ఎమ్మెల్యేల కేసులో మాత్రం అనర్హత పిటిషన్లపై స్పీకర్ లిమిటెడ్ సమయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించిందే తప్ప నిర్దిష్ట ఆదేశాలేమీ ఇవ్వలేదు.ఇక, మరో కేసులో అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే బాధ్యతలు స్పీకర్‌కు అప్పగించాలా? లేదా? అన్న విషయంపై పార్లమెంటే పునరాలోచించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలా వివిధ కేసుల్లో సుప్రీంకోర్టు వేర్వేరు అభిప్రాయాలు, తీర్పులు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ఎమ్మెల్యేల కేసు విషయంలో ఎలాంటి ఆదేశాలు వెలువడుతాయోనన్న చర్చ సాగుతోంది.గులాబీ నేతలు అయితే పది స్థానాలకు ఉప ఎన్నికలు ఖాయమన్న భావనలో ఉన్నారు. కేసీఆర్ కూడా ఉపఎన్నికలు ఖాయమని డిసైడ్ అయ్యారట. అందుకే త్వరలో ప్రజాక్షేత్రంలోకి రావాలని భావిస్తున్నట్లు టాక్. ఈ నెలాఖరులోగా బహిరంగ సభకు కూడా ప్లాన్ చేస్తున్నారు. ఇదే విషయాన్ని జహీరాబాద్ కార్యకర్తల భేటీలో చెప్పారు గులాబీ బాస్. అంతేకాదు కామారెడ్డి వేదికగా బీసీ బహిరంగ సభ పెట్టి..ఆ తర్వాత వరుస సభలు, సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నారట.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎన్నికలు వస్తే ఫలితాలు తమకే అనుకూలమని అంచనా వేస్తున్నారట గులాబీ నేతలు. అందుకే బైపోల్స్‌కు సై అంటున్నారు. గతంలో ఉప ఎన్నికల వచ్చినప్పుడు తాము గెలిచిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు. రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ స్కీమ్‌ల అమలుపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ లెక్కలు వేసుకుంటోంది. కాంగ్రెస్ మాత్రం బైపోల్స్ ఎందుకు వస్తాయంటోంది. అయితే లీగల్‌అంశాలతో పాటు స్పీకర్‌కు ఉన్న అధికారాలను బేస్ చేసుకుని ఉప ఎన్నికలు రావని రేవంత్ సర్కార్ ధీమాగా ఉన్నట్లు తెలుస్తోంది.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పరిశీలించిన కాంగ్రెస్ పెద్దలు.. బై ఎలక్షన్స్ అన్న ముచ్చటే ఉండదని భావిస్తున్నారట. చూడాలి మరి బీఆర్ఎస్ ఆశించినట్లు ఉపఎన్నికలు రాబోతున్నాయా? లేక కాంగ్రెస్ ధీమాకు తగ్గట్లు సుప్రీం ఆదేశాలు ఉండే అవకాశం ఉందా అన్నది చూడాలి.

# టెస్టుల పేరుతో దోపిడీ...

వరంగల్, ఫిబ్రవరి 11,తెలంగాణలోని పలు ఆస్పత్రుల తీరు రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. కొందరు డాక్టర్లు పేదలను దోపిడీ చేస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆర్ఎంపీలతో కుమ్మక్కై కమిషన్లు దండుకుంటున్నారు. అవసరం టెస్టులు చేస్తున్నారు. మందులు అంటగడుతున్నారు.ఇన్నాళ్లు డాక్టర్ల దగ్గరకు వెళ్తే రోగం నయం అయ్యేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వారు చేసే పనులు చూసి రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో అడుగు పెట్టగానే రకరకాల పరీక్షలు చేయడం, అవసరం లేకున్నా మందులు రాయడం, ఆపరేషన్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారు. దీంతో హెల్త్ కార్డు ఉన్నవారు, డబ్బున్న వారు మాత్రమే ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయి.పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే.. ఉన్న ఆస్తులు, అవయవాలు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు ప్రైవేట్ డాక్టర్లు కమిషన్లకు కక్కుర్తిపడి అవసరం లేకున్నా.. ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లకు పరీక్షలకు సిఫార్సు చేస్తున్నారు. పక్కా ప్లాన్ ప్రకారం దోపిడీ చేస్తున్నారు. అటు పట్టించుకునే వారు లేక.. డయాగ్నస్టిక్ సెంటర్లు కూడా ఎక్కువ రేట్లు వసూలు చేస్తూ.. డబ్బులు లాగేస్తున్నారు.ఉదాహరణకు.. ఒక రోగి ఆర్ఎంపీ దగ్గరకు వెళ్తే..

అతను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేస్తారు. అందుకు సదరు ఆస్పత్రి వారు ఈ ఆర్ఎంపీకి కమిషన్ ఇస్తారు. అక్కడికి వెళ్లాక డాక్టర్ చూసి.. టెస్టులు రాస్తారు. సదరు డయాగ్నస్టిక్ సెంటర్‌కు వెళ్లాలని సూచిస్తారు. ఆ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు ఈ డాక్టర్‌కు కమిషన్ ఇస్తారు. వచ్చాక మళ్లీ మందుల పేరుతో బాదేస్తారు. ఇలా ఆర్ఎంపీ దగ్గర్నుంచి మొదలుపెట్టి.. మెడికల్ షాపు వరకు నిలువు దోపిడీ చేస్తున్నారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం.. ప్రతి ఆస్పత్రిలో వైద్యుల ఫీజు, రోగ నిర్ధారణ పరీక్షల ఫీజుల వివరాలు రాసిన బోర్డులు పెట్టాలి. అవి రోగులకు కనిపించేలా ఉండాలి. అలా చేయని ఆసుపత్రులు, క్లినిక్‌లు, స్కానింగ్ కేంద్రాలపై వైద్యారోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ అధిక చార్జీల వసూలు కట్టడి అంశం చట్టంలో లేదు. ఇది ప్రైవేట్ ఆస్పత్రులకు వరంగా మారింది.హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి డబ్బుల కోసం మరీ దిగజారిపోయింది. మృతదేహానికి ఏకంగా 2 రోజులు ట్రీట్‌మెంట్ చేశారు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో.. మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు ఆదేశించారు. దీంతో మదీనాగూడ సిద్ధార్థ ఆస్పత్రిలో అధికారులు తనిఖీలు చేశారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఇలా ఎన్నో ఆస్పత్రులు పేదలను దోచుకు తింటున్నాయి.

# ఎవరీ రాఘవ రెడ్డి....

హైదరాబాద్, ఫిబ్రవరి 11, తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచి న రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చ కుడు రంగరాజన్‌పై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలోని కొప్పవరానికి చెందిన వీరరాఘవరెడ్డి తాను స్థాపించిన రామరాజ్యం సంస్థలో సభ్యులను చేర్పించాలని, తమకు ఆర్థిక సాయం చేయాలని రంగ రాజన్‌ను డిమాండ్ చేయగా, దానికి ఆయన నిరాకరించారు. దీంతో వీరరాఘవరెడ్డి తదితరులు రంగరాజన్‌పై దాడి చేశారు.ఈ ఘటనలో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ప్రధాన నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకొన్నా మని, అరెస్ట్ అయిన వారిలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారిని గుర్తించా మన్నారు.తాము స్థాపించిన రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించడంతో పాటు తమకు ఆర్థిక సాయం అందించాలని పలుమార్లు వీరరాఘువరెడ్డి రంగరాజ న్‌ను సంప్రదించగా ఆయన నిరాకరించడంతో దాడికి పాల్పడినట్లు డీసీపీ పేర్కొన్నారు. దాడి ఘటనలో పోలీసులు మొత్తం 22 మందిని గుర్తించారు.17 మంది నిందితుల ఆచూకీ తెలిసినట్లు అందులో తెలంగాణకు చెందిన ఏడుగురు, ఏపీకి చెందిన 17 మంది ఉన్నారని చెప్పారు. మిగతా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటామని పేర్కొన్నారు.ఏపీకి చెందిన వీరరాఘువరెడ్డి 2022లో రామరాజ్యం స్థాపించారు. తాను స్థాపించిన రామరాజ్యం సంస్థను బలోపేతం చేసేందుకు సామాజిక



మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. రామరాజ్యంలో చేరిన వారికి కొన్ని నియమ నిబంధనలు కూడా పెట్టారు. ఇందులో చేరిన వారికి నెలవారీగా రూ.20వేల జీతం ఇస్తానని సభ్యులకు వివరించి వారికి నియమనిబంధనల గురించి వివరించారు.ఇటీవల తణుకు, కోటప్పకొండలో వీరరాఘువరెడ్డి పర్యటించి రామ రాజ్యం విధివిధానాల గురించి సభ్యులకు హితబోధ చేశారు. ప్రత్యేకంగా రామరాజ్యంలో చేరిన వారికి డ్రెస్‌కోడ్ ఉండాలని ఈ నెల 6వ తేదీన యాప్రాల్ రామరాజ్యం సభ్యులంతా సమావేశమయ్యారు. రామరాజ్యం సభ్యులంతా బ్యానర్‌ను పెట్టుకొని ఫొటోలు, వీడియోలు దిగి సామాజిక మా ధ్యమాల్లో ప్రచారం చేసుకున్నారు.ఈ నెల 7వ తేదీన రామరాజ్యం సభ్యులంతా వీరరాఘువరెడ్డి నాయకత్వంలో 25 మంది బృందం ప్రత్యేకంగా నల్లదుస్తులు ధరించి చిలుకూరు ఆలయ సమీపంలో అర్చకుడు రంగరాజన్ నివాసానికి చేరుకొని ఆయనపై దాడికి పాల్పడ్డారు. గత కొంత కాలంగా వీరరాఘువరెడ్డి మణికొండలో నివాసం ఉంటున్నట్లు డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం ఉదయం రంగరాజన్ ఇంటికి వెళ్లిన వీరరాఘవరెడ్డి తదితరులు ఆలయ బాధ్యతలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దానికి రంగరాజన్ నిరాకరించడంతో దాడికి దిగారు. దాడిని అడ్డుకో బోయిన రంగరాజన్ కుమారుడిని సైతం కొట్టారు. తాము ఇక్ష్వాకు వంశస్థులమని, ఆలయ పరిధిలో ఈ గోత్రం ఉన్నవారిని, శాస్త్రం నేర్చేవారిని ఎందుకు గుర్తించడం లేద ని రంగరాజన్‌ను ప్రశ్నించారు.ఊరికే కోర్టు లో కేసులు వేస్తే ఏం లాభమని, తాము చెప్పినట్టు వినాలన్నారు. ఉగాది వరకు టైం ఇస్తున్నామని, రామరాజ్య స్థాపనకు సహకరించకపోతే తాము రామని, వచ్చేవారు వచ్చి పనిచేసుకుని వెళ్తారని హెచ్చరించారు. 2040 నాటికి రామరాజ్యం ఏర్పాటు చేస్తానని వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం' పేరి ట ఓ ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేశాడు. అదే పేరుతో వెబ్‌సైట్ సైతం ప్రారంభించాడు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాలు తిరుగుతూ రామరాజ్య స్థాపనపై ప్రచారం చేస్తున్నాడు. తనకు 5వేల మంది సైన్యం కావాలని ప్రకటన జారీ చేశాడు.భగవద్గీత వచ్చి ఉండాలని, ఐదు కిలోమీటర్లు నడవడం, రెండు కిలోమీటర్లు పరుగెత్తడం చేయ గలగాలని నియమాలు పెట్టాడు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర సెటిలర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. జైహిం ద్, జై విశ్వమానవ వేదిక పేరుతో 2016లో ఓ గ్రూపును సైతం ఏర్పాటు చేశాడు.తర్వాత దాన్ని మూసివేసి గోరక్షణ పేరుతో కార్యక్రమాలు ప్రారంభించాడు. అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకునేందుకు సైన్యాన్ని వాడుకున్నాడు.

# 1000 ఎకరాలు... 20 వేల కోట్లు..

హైదరాబాద్, ఫిబ్రవరి 11, హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లోని ప్లాట్లను విక్రయించేందుకు హెచ్ఎండియే మరోసారి సిద్ధమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కోకాపేట, మోకిలా, తొర్రూర్, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లో హెచ్ఎండీఏ భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసింది. కోకారపేటలో రికార్డు స్థాయిలో ఎకరం రూ.100 కోట్లు ధర పలికింది. అయితే అప్పట్లో తొర్రూర్‌లో 117 ఎకరాల్లో 1000 ప్లాట్లతో హెచ్ఎండీఏ వెంచర్ వేసింది. అందులోని కొన్ని పాట్లు అమ్ముడుపోయాయి. బహదూర్‌పల్లిలో 40 ఎకరాల్లో 101 ప్లాట్లు, మోకిలలో 165 ఎకరాల్లో 1321 ప్లాట్లు వేలంలో అమ్ముడు పోయాయి. అవన్నీ కూడా భారీగా ధర పలికింది. అయితే తొలి వాయిదా చెల్లింపు విషయంలో చాలామంది చేతులు ఎత్తేశారు. ప్రస్తుతం ఈ లేఅవుట్లలో 80 శాతం ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని గుర్తించి మరోసారి వేలం వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.అయితే కోకాపేట తదితర ప్రాంతాల్లో భూములు రికార్డు ధర పలకటం వెనకు కుట్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. ప్రైవేటు భూములు ఉన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా అక్కడ ధరలు పెంచేందుకు ఆన్‌లైన్‌లో అధిక ధరకు కోట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. ఆయా ప్రాంతాల్లోని భూములు, ప్లాట్ల ఆన్‌లైన్ వేలానికి సంబంధించి ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడానికి హెచ్ఎండీఏ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్‌పై మార్కెట్‌లో నెలకొన్న కొంత స్తబ్దత ప్రభావం వేలంపై పడే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు.ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు రూ.20 వేల కోట్ల వరకు అవసరమని అంచనా. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 1000 ఎకరాలకు పైనే ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. కొన్ని లేఅవుట్లలో ప్లాట్లు విక్రయించగా.. అందులో కొన్నింటికి డబ్బులు చెల్లించకపోవడంతో కేటాయింపులు క్యాన్సిల్ అయ్యాయి. ఇలాంటి ప్లాట్లను ఇప్పటివరకు 500 వరకు గుర్తించగా.. వీటిని విక్రయించి రూ.1000 కోట్లు ఆర్జించాలని ప్లాన్ చేస్తోంది. ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకుంటుండగా.. పూర్తిస్థాయిలో ఊపు వచ్చిన తర్వాత వేలం వేస్తే మంచి డిమాండ్ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే వేలంపై నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు.

# బీసీ రిజర్వేషన్ ఆధారంగా పంచాయితీలు

నల్గొండ ఫిబ్రవరి 11, తెలంగాణ సర్కార్ కు డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదకి పంపంది. బీసీ కమిషన్ చైర్మన్ 700 పేజీలతో నివేదిక అందజేశారు. సంబంధించిన రిపోర్టును బీసీ సంక్షేమ శాఖకు పంపనున్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. గ్రామం ఒక యూనిట్ గా వార్డు సభ్యుల రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని నివేదకలో పేర్కొంది. అలాగే మండలం ఒక యూనిట్ గా ఎంపీటీసీ రిజర్వేషన్లు అందుబాటులోకి రావాలని తెలిపింది. జిల్లాను ఒక యూనిట్ గా జెడ్పీటీసీల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లుగా రిపోర్టులో పేర్కొంది. రాష్ట్రాన్ని ఒక యూనిట్ గా తీసుకుని.. జడ్పీ చైర్మన్ రిజర్వేషన్ ను పంచాయతీ రాజ్ శాఖ ఖరారు చేసింది. అసెంబ్లీ సెగ్మంట్లు వారిగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని కమిషన్ సూచించినట్లు తెలుస్తోంది. మొత్తం ఆరు సెగ్మంట్లు రూపంలో డెడికేషన్ కమిషన్ ఇచ్చినట్లు సమాచారం. డెడికేటెడ్ కమిషన్ దాదాపు మూడు నెలలు బీసీ రిజర్వేషన్ల ఖరారుపై కసరత్తు చేసినట్లు తెలుస్తోంది.తెలంగాణలో కులగణన కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేషన్ కమిషన్ తన రిపోర్టును గవర్నమెంట్ కు అందజేసింది. కమిషన్ చైర్మన్ మాజీ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిసి రిపోర్టును అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ల జనాభా లెక్కల సేకరణకు ప్రత్యేకంగా గతేడాది నవంబర్ ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. మాజీ ఐఏఎస్ ఆఫీసర్ భూసాని వెంకటేశ్వర రావు నేతృత్వంలో ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ను నియమించింది.డెడికేషన్ కమిషన్ ఏడాది కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించింది. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు సేకరించిన సమాచారాన్ని ఆన్ లైన్ చేయడం పూర్తి కాగానే ఆ రిపోర్టును ప్లానింగ్ డిపార్ట్ మెంట్ బీసీ డెడికేటెడ్ కమిషన్ కు అందజేసింది. ఈ డేటా మొత్తాన్ని ఒక్క దగ్గరకు చేర్చి పూర్తి చేసిన డెడికేటెడ్ కమిషన్.. ఈ రోజు సచివాలయంలో కొలిక్కి వచ్చి ఎన్నికల దిశగా ప్రభుత్వం ముందడుగు వేసేందుకు కీలకం కాబోతున్నట్లు తెలుస్తోందిడెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా గ్రామ వార్డు నుంచి జడ్పీ చైర్మన్ దాకా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ రిజర్వేషన్లను ఖరారు చేయనుంది.

# మంత్రి ఇలాకాలోనే భారీగా వసూలు.!

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 11, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ అమ్యామ్యా లకు అలవాటు పడిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏ చిన్న పని జరగాలన్నా భారీ స్థాయిలో ముడుపులు ముట్ట చెప్ప నిదే పనులు జరిగే పరిస్థితి లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.గౌడ సామాజిక వర్గం కుటుంబీకులు తమ వృత్తిని కొనసాగిం చడం కోసం కల్లుగీత కార్మికులుగా గుర్తింపు కోసం కోపరేటివ్ సొసైటీ, టిఎఫ్ టి లైసె న్సులు పొందాలంటే లక్షలు ముట్ట చెప్పాల్సి న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు ఎక్కగలిగే గీత కార్మికునికి సైతం లైసెన్స్ లు ఇచ్చేందుకు ఆప్కారి శాఖ అధికారులు అవినీతి సొమ్ముకు కక్కుర్తి పడు తున్నారు. ఆయా సర్కిల్ స్టేషన్ పరిధిలోని కిందిస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికా రుల వరకు ఒకే రకమైన దోపిడీకి అలవాటు పడ్డట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ ముడుపులన్నీ మంత్రులకు వాటాల పేరుతో నే దబాయించి వసూలు చేస్తున్నట్లు ఆరోప ణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కో టిఎఫ్టి లైసెన్స్ కోసం సుమారు లక్షల నుంచి రెండు లక్షల దాకా వసూళ్లు చేస్తున్నారు. దీంతోపా టు సందర్భాన్ని బట్టి దావత్ కూడా ఇవ్వా ల్సిందే నని బాధితులు వాపోతున్నారు. అరత ఉన్నప్పటికీ లైసెన్సులు పొందే పరి స్థితి లేకపోవడంతో నిరుపేద కల్లుగీత కార్మి కులు మనోవేదనకు గురవుతున్నారు.ము డుపులు ఇచ్చిన వారికి మాత్రం అధికారి ఫీల్డ్ లోకి వెళ్లకుండా వారి స్థానంలో అధికా రి హోదాలో ఓ ఫోటోగ్రాఫర్ ను పంపి స్వ యంగా చెట్టెక్కినట్లు సృష్టించి ఫోటోలు ఆధారంగా చూపి లైసెన్సులను ముట్ట చెబుతున్నట్లు ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. దీంతో అరత లేని లైసెన్స్ దారులు విషపూరితమైన మత్తు పదార్థాలు వినియోగించి కృత్రిమంగా కల్తీ కల్లు తయా రుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వా త ఈ దోపిడీ మరింత పెరిగిందని ఆయా గ్రామాల గౌడ సామాజిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఐదు సర్కిల్ ఎక్సుజ్ పోలీస్ స్టేషన్లో ఉండగా జిల్లావ్యాప్తంగా టిఎఫ్టి లైసెన్స్ పొందిన వారు 221, టిసిఎస్ కో-ఆపరేటివ్ సొసైటీలు 59 ఉన్నాయి. గౌడ సామాజిక వర్గంలోని నిరుద్యోగులు చెట్టు ఎక్కి కల్లు గీసే వృత్తిని ఎంచుకొని ఆ ప్రతిభ ఉన్నవారికి ప్రభుత్వం టిఎఫ్టి, టిసిఎస్ లైసెన్సులు సాధారణ డిడి రూపంలో మాత్ర మే తీసుకోవాల్సి ఉంది.కానీ ఆయా సర్కిల్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు అడ్డగో లుగా వారి నుంచి ముడుపులు ఆశిస్తున్నా రని తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లేకపోయినా ముడుపు లందుకొని నిబంధనలకు విరుద్ధంగా వారికి లైసెన్సులు ఇస్తున్నట్లు అరత గల గౌడ సామాజిక వర్గం నేతలు ఆరోపిస్తు న్నారు. రాష్ట్ర ఎక్సుజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న నాగర్క ర్నూల్ జిల్లాలో ఏ స్టేషన్లో చూసిన ఆప్కారి శాఖ అధికారులు ముడుపులు ముట్ట చెప్పం డి పని చేయడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ముడుపులమ్మ వాటా లు ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులకు వెళ్తాయని బాహాటంగానే చెప్పుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఈ వ్యవ హారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మరింత పెచ్చుమెరిపోయిందని తద్వారా కల్తీకల్లు మాఫియా మరింత పెరుగుతుందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# పార్లమెంటులో మరో ఆరు భాషలకు అనువాదం

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11: బోడో, డోగ్రీ, మైథిలి, మణిపురి, ఉర్దూ, సంస్కృతంతో సహా ఆరు కొత్త భాషలకు అనువాద సేవలను పొడిగిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం ప్రకటించారు. ప్రస్తుతం హిందీ, ఇంగ్లీషుతోపాటు అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు వంటి ఈ పది భాషల్లో అనువాద సేవలు పార్లమెంటులో అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటుగా తాజాగా మరో కొత్త ఆరు భాషలు బోడో, డోగ్రీ, మైథిలీ, మణిపురి, ఉర్దూ, సంస్కృతంలను అనువాద సేవల్లోకి చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మానవ వనరులు అందుబాటులోకి వచ్చినందున అదనంగా 16 భాషలను ఏకకాలంలో అనువాదాలను అందించడానికి తాము ప్రయత్నిస్తున్నామని స్పీకర్ ఈ సందర్భంగా చెప్పారు. ఃూగా, 'భారత పార్లమెంట్ వ్యవస్థ అనేది ప్రజాస్వామ్యం ఆధారంగా ఉంటుంది. అందువల్ల చాలా భాషలలో అనువాదాలను అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 22 భాషల్లో ఈ ప్రయత్నం చేస్తున్నామని నేను ప్రపంచస్థాయి వేదికలపై మాట్లాడినప్పుడు అందరూ నన్ను ప్రశంసించారు. అధికారికంగా గుర్తింపు పొందిన 22 భాషల ఉనికిని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నామని' స్పీకర్ చెప్పారు. అయితే స్పీకర్ ప్రకటనపై డిఎంకె ఎంపి దయానిధి మారన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. '2011 సర్వే ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 73 వేల మందే సంస్కృతం మాట్లాడుతున్నారు. మీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాల వల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఎందుకు వృథా చేస్తారు?' అని మారన్ వాదించారు. మారన్ వ్యాఖ్యలపై లోక్‌సభ స్పీకర్ స్పందించారు. మీరు ఏ దేశంలో నివశిస్తున్నారు అని దయానిధి మారన్‌ను తిరిగి స్పీకర్ ప్రశ్నించారు. ఇది భారతదేశం. ఈ దేశం మూల భాష సంస్కృతం. అందుకే మేము సంస్కృతం మాత్రమే కాకుండా 22 భాషలను ప్రస్తావించాము.

# చిరంజీవి 2.0...



కాకినాడ, ఫిబ్రవరి 11, చిరు పొలిటికల్ రీఎంట్రీ ఖాయమన్న వార్తలు ఊపందుకున్నాయి. సరిగ్గా ఇదే టైమ్‌లో బాస్ మరో బాంబ్ పేల్చేశారు. ఏకంగా ఓ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో జై జనసేన అనేశారు. ఫస్ట్ టైమ్ చిరంజీవి నోటీ నుంచి జనసేన ప్రస్తావన రావడం హాట్ టాపిక్ అవుతోంది. ఫ్యాన్స్‌తో కలిపి చిరు వాయిస్ వినిపించారా లేక ఫ్లోలో మాట్లాడేశారో తెలియదు కానీ..చిరు నోట జనసేన మాట రావడం మాత్రం..అటు సినీ, ఇటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.ప్రజారాజ్యం, జనసేనపై కీలక వ్యాఖ్యలు చేశారు చిరు. జై జనసేన అని అన్నారు. ప్రజారాజ్యం పార్టీనే జనసేనగా మారిపోయిందన్న మెగాస్టార్..ఐయామ్ వెరీ హ్యాపీ అంటూ చెప్పుకొచ్చారు. చిరంజీవి వ్యాఖ్యలతో అటు మెగా, ఇటు జనసేన అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. మెగాస్టార్ కామెంట్స్ మాత్రం పొలిటికల్‌గా చర్చనీయాంశం అయ్యాయి. 26 ఆగస్ట్, 2008లో ప్రజారాజ్యం పార్టీని పెట్టారు చిరంజీవి.అప్పుడు ప్రజారాజ్యంలో యువరాజ్యం విభాగానికి పవన్ కల్యాణ్ నాయకత్వం వహించారు. 2011లో కాంగ్రెస్‌లో పార్టీని విలీనం చేశారు చిరంజీవి. అయితే ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో మెర్జ్ చేయడం పవన్ కల్యాణ్‌కు ఇష్టం లేదని అప్పట్లో పెద్దఎత్తున ప్రచారం జరిగింది. ఆ విషయంలోనే చిరుతో పవన్ విభేధించారని..కొన్నాళ్లు వాళ్లిద్దరి మధ్య గ్యాప్ కంటిన్యూ అయిందని కూడా టాక్ ఉంది. అదంతా అలా ఉండగానే 2014లో జనసేన పార్టీని పెట్టారు పవన్.మెగాస్టార్ ప్రజారాజ్యం పెట్టినప్పుడు అన్నయ్యకు అన్నివిధాలుగా అండగా ఉండి కుడిభుజంగా నిలబడ్డారు పవర్ స్టార్. కానీ జనసేన పెట్టాక చిరంజీవి ఇప్పటివరకు ఓపెన్‌గా పవన్‌కు సపోర్ట్ చేయలేదంటున్నారు ఫ్యాన్స్. మొన్నటి ఎన్నికల్లో పవన్ ప్రభంజనం సృష్టించి..మెగాస్టార్ ఇంటికి వెళ్లి మరీ బ్లెస్సింగ్స్ తీసుకున్నారు. ప్రమాణ స్వీకార వేదికపై చిరుకు పాదాభివందనం చేసి అన్నయ్యపట్ల తనకున్న మక్కువను చూపించారు. అయితే ఇప్పుడు చిరు జనసేనపై ఓపెన్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వడం మాత్రం పవన్ విజయానికి దక్కిన గౌరవమేనని అంటున్నారు సేనాని ఫ్యాన్స్.ప్రజారాజ్యం పార్టీతోనే పవన్ పొలిటికల్ ఎంట్రీ స్టార్ట్ అయింది కాబట్టి.. ప్రజారాజ్యమే జనసేనగా మారిందని చిరు కామెంట్ చేసి ఉండొచ్చు. అటు పవన్ పరంగ చూస్తే తన అన్నయ్య పొలిటికల్‌గా సక్సెస్ కాకపోవడాన్ని డైజెస్ట్ చేసుకోలేకే..రిస్క్ చేసి మరీ జనసేనతో తిరిగి రాజకీయ అరంగేట్రం చేశారు పవన్. ఇప్పుడు ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చింది. ఫ్యూచర్‌లో పవన్ సీఎం అవుతారని అని కూడా ఆయన అభిమానులు చెప్తుంటారు. అయితే పవన్ రాజకీయాల్లో కసిగా పనిచేయడానికి ప్రజారాజ్యం తర్వాత చిరంజీవికి జరిగిన అన్యాయమేనన్న చర్చ జరుగుతోంది.కొంతకాలంగా మెగాస్టార్ చిరంజీవిని.. మళ్లీ పొలిటికల్ స్క్రీన్ మీదకు తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోందట. చిరు సేవలను వాడుకోవాలని బీజేపీ చూస్తుంటే..ఇదే అదునుగా అన్నయ్య పొలిటికల్ స్క్రీన్ మీద చూడాలని తమ్ముడు ఆశ పడుతున్నారట. ఈ మధ్యే ఢిల్లీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ప్రధాని మోదీతో కలిసి పాల్గొన్నారు చిరు. అయితే అందరిలో ఒకడిలా కాకుండా..చిరుకు ప్రత్యేక గౌరవం దక్కడంపైనే ఇంట్రెస్టింగ్ చర్చ జరిగింది. ఈ మధ్య ఢిల్లీ వేదికగా చాలా డెవలప్‌మెంట్స్ జరిగాయని అంటున్నారు. అందులో భాగంగానే చిరంజీవిని బీజేపీ రాజ్యసభకు పంపబోతుందన్న టాక్ వినిపించింది. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ సీటును తమకు కేటాయించాలని కోరుతున్నారట పవన్. జనసేన కోటాలో అన్నయ్యను పెద్దల సభకు పంపాలని..పరిస్థితులు కలిసి వస్తే రాబోయే ఎన్నికల వరకు పార్టీలో చిరును యాక్టీవ్ చేయాలని పవన్ ప్లాన్ చేస్తున్నాడట. బీజేపీతో కలిసి..సత్తా చాటితే తాను అనుకున్నట్లుగా చిరును ఉన్నతమైన స్థానంలో చూడొచ్చనేది పవన్ ఆలోచనట.ఏదైమైనా చిరు నోట జై జనసేన స్లోగన్ వినిపించడం వెనుక ఏదో వ్యూహం ఉందన్న టాక్ అయితే వినిపిస్తోంది. ఏదో కాకతాళీయంగా మాట్లాడారని అనుకోవడానికి లేదని.. లేటెస్ట్ డెవలప్‌మెంట్స్‌కు లింకు పెడుతున్నారు. జనసేన నుంచి చిరు రాజ్యసభకు వెళ్తారా..? పొలిటికల్ స్క్రీన్‌పై మెగా బ్రదర్స్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించబోతున్నారా అన్నది వేచి చూడాలి మరి.

# పవన్ కల్యాణ్ మిషన్ దక్షిణాది స్టార్ట్ -



విజయవాడ, ఫిబ్రవరి 11, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దక్షిణాది పర్యటనలు ప్రారంభిస్తున్నారు. ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో పర్యటించనున్నట్లుగా జనసేన వర్గాలు ప్రకటించాయి. మొత్తం నాలుగు రోజుల పర్యటన ఉంటుంది. అనంతపద్మనాభ స్వామి, మధుర మీనాక్షి, శ్రీ పరుసరామస్వామి, అగస్థ్యజీవసమాధి కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా పవన్ పర్యటన ఉంటుంది. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో సనాతన ధర్మంపై మాట్లాడినప్పుడు.. ఆయన దక్షిణాదిలో హిందూత్వ లీడర్ గా ఆవిర్భవించేందుకు అవసరమైన కార్యాచరణ ఖరారు చేసుకుంటున్నారని రాజకీయవర్గాలు అంచనా వేశాయి. కానీ పవన్ ఎప్పుడూ అలాంటి రాజకీయ టార్గెట్లు తనకు ఉన్నాయని చెప్పలేదు. కానీ ఇప్పుడు మెల్లగా తన కార్యాచరణ ప్రారంభిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ ఆలయాలను సందర్శించబోతున్నారు. మొదటగా ఆయన కేరళ వెళ్తున్నారు. ఆయన పర్యటన ఖచ్చితంగా రాజకీయం అవుతుంది. పవన్ కల్యాణ్ రాజకీయం లేదని.. చెప్పవచ్చు. కానీ జరుగుతున్న రాజకీయంలో భాగంగానే పర్యటనలు అని మీడియా ఖచ్చితంగా ప్రచారం చేస్తుంది.కేరళ తర్వాత పవన్ తమిళనాడు వెళ్లేలా షెడ్యూల్ ఖరారు అయింది. తమిళనాడులో అధికారం అందుకోవడం బీజేపీ దీర్ఘకాలిక లక్ష్యాల్లో ఒకటి. అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తనదైన ప్రభావం చూపాలని పట్టుదలతో ఉంది. అన్నామలై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా హిందూత్వవాదం, దేశభక్తి నినాదంతో తన ప్రయత్నాలు తాను చేస్తున్నారు. అయితే అనుకున్నంతగా ప్రయత్నాలు సక్సెస్ కావడం లేదు. గతంలో ఉదయనిధి చేసిన సనాతన ధర్మ వ్యతిరేకత వ్యాఖ్యలను కూడా సరిగ్గా ఉపయోగించుకోలేకయారన్న అభిప్రాయం ఉంది. హిందూ వర్గాల్లో కదలిక తీసుకువచ్చి అందర్నీ ఏకతాటిపైకి తీసుకురావాలనుకుంటున్నారు. ఇప్పుడు ఆ బాధ్యతను పవన్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పవన్ విమర్శలు చేశారు. తమిళనాడులో పవన్ చేసే పర్యటన అక్కడి రాజకీయాల్లో మార్పులు తెచ్చే అవకాశాలు ఉన్నాయన్న అంచనాలు ఇప్పటికే ఉన్నాయి. కర్ణాటక. తెలంగాణలోనూ పవన్ ఆలయాల సందర్శన ఉంటుంది. ఇదంతా ఓ ప్రణాళిక ప్రకారం జరుగుతుందని.. ఈ పర్యటనలతో పవన్ కల్యాణ్.. దక్షిణాదిన పూర్తి స్థాయి హిందూత్వ లీడర్ గా అవతారం ఎత్తుతారని జనసేన వర్గాలు చెబుతున్నాయి.

# రోజాకు చెక్ పెట్టడానికి పెద్దిరెడ్డి స్కెచ్

తిరుపతి, ఫిబ్రవరి 11,వైఎస్ఆర్‌సీపీ పరిస్థితిని మళ్లీ గాడిన పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా చేరికల్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే శైలజానాథ్ ను చేర్చుకున్న ఆయన ఉండవల్లి అరుణ్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్లను ఆహ్వానించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఖాళీగా ఉన్న ఇతర నేతల్ని కూడా చేర్చుకునే ఆలోచనలు చేస్తున్నారు. నగరి నియోజకవర్గంలో తాజాగా మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు కుమారుడు గాలి జగదీష్ ను పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. రెండు రోజుల్లో ఆయనకు పార్టీ కండువా కప్పే అవకాశం ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గాలి భాను ప్రకాష్ .. ముద్దుకృష్ణమనాయుడు మొదటి కుమారుడు. ఆయన రెండో కుమారుడు జగదీష్. ఆయన కూడా నగరి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనుకుని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. గాలి జగదీష్ కు.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన సోదరుడు గాలి భానుప్రకాష్ కు సరిపడటం లేదు. తండ్రి చనిపోయాక ఎవరి దారి వారిదయింది. ఓ సందర్భంలో ఇద్దరూ టీడీపీ టిక్కెట్ కోసం పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు భాను ప్రకాష్ వైపే మొగ్గారు. తల్లి మద్దతు జగదీష్ కే ఉంది. అయితే జగదీష్ మామ కర్ణాటకకు చెందిన ఓ రాజకీయ నేత. ఆయన సాయంతో ఇప్పుడు వైసీపీలో టిక్కెట్ హామీతో చేరేందుకు సిద్ధమయ్యారన్న ప్రచారం నగరిలో జరుగుతోంది. అయితే నగరి నియోజకవర్గంలో కీలక నేతగా రోజా ఉన్నారు. అక్కడ్నుంచి రెండు సార్లు గెలిచారు. మంత్రిగా చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఇటీవల మళ్లీ తన నియోజకవర్గంలో యాక్టివ్ గా తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు పోటీగా మరో నేతను చేర్చుకుంటే రోజా మనస్తాపానికి గురయ్యే అవకాశం ఉంది. గాలి జగదీష్ చేరిక అంశంపై రోజాకు సమాచారం ఇవ్వలేదు కానీ.. విషయం మాత్రం ఆమెకు తెలిసిందని అంటున్నారు. జగదీష్ ను చేర్చుకోవద్దని పార్టీ హైకమాండ్ కు ఆమె చెప్పినట్లుగా వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. జగన్ మాత్రం ఇప్పుడు నియోజకవర్గాల్లో సామ్రాజ్యాలేమీ లేవని.. పార్టీ బలోపేతం కోసం కలసి వచ్చే నేతలందర్నీ చేర్చుకుంటామని చెబుతున్నారు. అందరూ కలిసి పార్టీని బలోపేతం చేస్తే ఎన్నికలప్పుడు టిక్కెట్ల గురించి ఆలోచిద్దామని అంటున్నట్లుగా చెబుతున్నారు. గాలి జగదీష్ ను చేర్చుకోవడం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారని అనుకుంటున్నారు. పెద్దిరెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా నియమించిన తర్వాత ఆయనను తప్పించారు. పెద్దిరెడ్డి అనుచరులుగా ఉన్న నగరి కీలక నేతల్ని సస్పెండ్ చేశారు. నగరి నియోజకవర్గంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలుగు దేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన ఓడిపోగా.. ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే ఆయన అకాల మరణం తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి.. ఎమ్మెల్సీ సీటు కోసం ఇద్దరు కుమారులు (భాను ప్రకాష్, జగదీష్ ప్రకాష్)లు పోటీపడ్డారు. రాజకీయవారసత్వంపై ఇద్దరి మధ్య కొద్దిరోజులు వార్ నడిచింది.. చివరికి ముద్దుకృష్ణమనాయుడు సతీమణి సరస్వతికి ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. ఆ తర్వాత ఇద్దరు కుమారుల మధ్య విభేదాలు అలాగే కొనసాగాయి.. ఇద్దరు నగరి టీడీపీ ఇంఛార్జ్ పదవిని ఆశించారు. కానీ భాను ప్రకాష్‌కు ఇంఛార్జ్ పదవి దక్కడంతో జగదీష్ సొంతంగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టారు.ఈ క్రమంలో 2019 ఎన్నికల్లోల భాను ప్రకాష్‌కు టీడీపీ టికెట్ కేటాయించింది.. ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో జగదీష్ తనకు మళ్లీ అవకాశం వస్తుందని భావించారు.. నియోజకవర్గంలో యాక్టివ్ అయ్యారు. భాను ప్రకాష్, జగదీష్‌లు టికెట్ కోసం పోటీపడ్డారు.. 2024 ఎన్నికల సమయంలో కూడా టీడీపీ భాను ప్రకాష్‌కు సీటు కేటాయించగా రోజాపై విజయం సాధించారు. జగదీష్ నగరిలో ఆయన పని ఆయన చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జగదీష్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నగరిలో అన్నదమ్ముల సవాల్ అన్న రేంజ్‌లో రాజకీయాలు నడుస్తాయి.. అలాగే మాజీ మంత్రి రోజా జగదీష్‌తో కలిసి రాజకీయాలు చేస్తారా అన్నది చూడాలి. అయితే జగదీష్ మామకు కూడా రాజకీయ నేపథ్యం ఉందంట.. ఆయన కర్ణాటకలో మంత్రి కూడా పనిచేసినట్లు తెలుస్తోంది. దాంతో నగరిలో అంతా సద్దుమణిగిపోయిందని అనుకున్నారు కానీ.. అలాంటి పరిస్థితి లేదని.. తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. గాలి జగదీష్ ను వైసీపీలో చేర్చుకుంటే రోజా ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# మరి కేకే లైన్ సంగతేంటీ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 11, విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. కేంద్రం నుంచి ఉత్తర్వులు కూడా రాగా.. కేంద్ర కేబినెట్ కూడా ఆమోదం తెలిపింది. అయితే కొత్త రైల్వే జోన్ ప్రకటన తర్వాత ఓ అంశం ఇప్పుడు తెరపైకి వచ్చింది. కేంద్రం ఆంధ్రప్రదేశ్ మొత్తం జోన్ పరిధిలోకి తీసుకురాగా.. అదే క్రమంలో రాష్ట్రంలోనే కీలకమైన కేకే లైన్‌ను తూర్పు కోస్తా పరిధిలో నూతనంగా ఏర్పాటైన రాయగడ డివిజన్ పరిధిలోకి మార్చేసింది. అయితే ఇప్పుడు ఈ నిర్ణయం చర్చనీయాంశం అయ్యింది. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో కలిపితే ఏపీ ఆదాయం కోల్పోతుందంటున్నారు.ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులు 'కొత్తవలస-కిరండూల్ (కె.కె.)లైన్‌ను రాయగడ డివిజన్‌కు అప్పగించడంతో విశాఖ డివిజన్‌కు నష్టం జరుగుతుంది' అని ప్రశ్నించారు. ఈ అంశంపై స్పందించిన పురందేశ్వరి ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లామని.. విశాఖపట్నం డివిజన్‌లో కె.కె.లైన్ ఉండేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయానికి నిధులు కేటాయించడంతోపాటు విశాఖ డివిజన్‌ను కూడా కొనసాగించడం మంచి నిర్ణయం అన్నారు. కేంద్రం రాష్ట్రానికి భారీగా నిధులు కూడా కేటాయిస్తోందన్నారు.మరోవైపు విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లోకి మార్చడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేకే లైన్ తూర్పు కోస్తా రైల్వే జోన్‌కి అత్యధిక ఆదాయం వస్తుందంటున్నారు. ఈ లైన్‌ను వదులుకుంటే విశాఖపట్నం రైల్వే డివిజన్‌కు ఆర్థికంగా నష్టం అంటున్నారు. ఈ రైల్వే లైన్ ఆంధ్రప్రదేశ్, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కలుపుతూ 446 కిలోమీటర్ల మేర ఉంటుంది. అయితే ఈ లైన్‌లో గనుల నుంచి విశాఖపట్నం పోర్టు వరకు ఐరన్ ఓర్ రవాణ చేస్తారు.. ఇలా ప్రతి ఏటా రవాణాతో రూ,10 వేల కోట్లు ఆదాయం లభిస్తుందని అంచనాలు ఉన్నాయంటున్నారు. అందుకే కేకే లైన్‌లో విశాఖపట్నం డివిజన్‌లోనే డిమాండ్ వినిపిస్తోందిఇప్పటికే కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లోనే కొనసాగించాలని అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. కేకే లైన్‌ను రాయగడ డివిజన్‌లో విలీనం చేసే చర్యలను పునఃపరిశీలించాలన్నారు. మరోవైపు వామపక్షలు, ప్రజా సంఘాలు కూడా ఈ కేకే లైన్‌ను విశాఖపట్నం డివిజన్‌లో కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. కేకే లైన్‌తో కూడిన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. మరి ఈ అంశంపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది ఓకే చెబుతుందా లేదా అన్నది చూడాలి.

# సీఐడీతో ఆర్జీవీ గేమ్స్

ఒంగోలు, ఫిబ్రవరి 11,ఏపీసీఐడీ పోలీసుల విచారణకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ డుమ్మా కొట్టారు. ఆయన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమా తీశారు. ఆ సినిమా న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కోవడంతో ఆయన ఆ సినిమా పేరు మార్చారు. అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు అని మార్చారు. అయితే ఈ సినిమా ఆడలేదు. తర్వాత యూట్యూబ్ లో విడుదల చేశారు. అయితే కోర్టు అభ్యంతరం తెలిపిన టైటిల్ ను అలాగే వాడారు. అది తమ మనోభావాలను దెబ్బతీసిందని టీడీపీ యు?త్ వింగ్ కు చెందిన వారు సీఐడీకి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన సీఐడీ పోలీసులు ఇటీవల ఒంగోలు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైనప్పుడు నోటీసులు ఇచ్చారు. పదో తేదీన హాజరు కావాలన్నారు. అయితే హాజరు కాలేదు. రామ్ గోపాల్ వర్మ విచిత్రమైన కారణాన్ని పోలీసులకు పంపారు. తాను తీసిన శారీ అనే సినిమా ప్రమోషన్లలో చాలా బిజీగా ఉంటానని చెప్పుకొచ్చారు. అయితే ఆ సినిమా గురించి ఆయన చాలా కాలంగా చెబుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమోషన్లు చేస్తారో కానీ.. ఎనిమిది వారాల తర్వాత మాత్రం అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. నిజానికి ఆర్జీవీ సాక్షి కాదు. తన చాయిస్ ప్రకారం డేట్స్ ఇవ్వడానికి. ఆయన నిందితుడు. పోలీసులు చెప్పినప్పుడు విచారణకు రాకపోతే అరెస్టు చేసే అవకాశాలు ఉంటాయి. పోలీసుల విచారణకు సహకరించకపోతే ఏం జరుగుతుందో ఆయనకు తెలిసేలా చేయడానికి సీఐడీ పోలీసులు సిద్ధంగానే ఉన్నారన్న ప్రాచారం జరుగుతోంది. ప్రొసీజర్ ప్రకారం మరోసారి నోటీసులు జారీ చేయనున్నట్లుగా చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆయన కూటమి నేతలపై అసభ్య పోస్టులు పెట్టారు. ఎన్నో మాటలన్నారు. అదే సమయంలో తాను తీసిన వ్యూహం, శపథం అనే సినిమాలను ఏపీ ఫైబర్ నెట్ కు అమ్మారు. గట్టిగా రెండు వేల వ్యూస్ రాకపోయినా రూ. రెండు కోట్ల వరకూ వసూలు చేశారు. దీనిపై ఏపీ ఫైబర్ నెట్ ఇప్పటికే ఆయనకు నోటీసులు జారీ చేసింది. తన వద్ద డబ్బు లేదని ఆయన సమాచారం ఇచ్చారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీ ఫైబర్ నెట్ ప్రకటించింది. ఇలాంటి సమయంలో విచారణకు సహకరించకుండా ఆర్జీవీ వారాలకు వారాలు గడువు కావాలని కోరుతున్నారు. సోషల్ మీడియా కేసుల్లో మాత్రమే ఆర్జీవీకి ముందస్తు బెయిల్ ఇచ్చారు. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఇతర కేసుల్లో మాత్రం ఆయనకు ముందస్తు బెయిల్ రాలేదు. ఇటీవల ఓ చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ముంబై కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించింది. ఏపీలో రాజకీయాల్లో ఆయన జోక్యం చేసుకోవడం పెను సమస్యగా మారింది. పాత సినిమాలన్నీ వదిలేస్తానని కొత్తగా సిండికేట్ అనే సినిమా తీస్తానని ఆయన అంటున్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో విస్తుపోయే వాస్తవాలు

తిరుమల, ఫిబ్రవరి 11, తిరుమల లడ్డూ వ్యవహారంపై సీబీఐ ఆధ్వర్యంలో సిట్ బృందం విచారణ వేగం చేసింది. ఇప్పటికే ఈ కేసులో నలుగురిని అరెస్టు చేశారు. నిందితుల రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక అంశాలను ప్రస్తావించింది. నిన్న అరెస్టైన నలుగురిని ఈ కేసులో ఏ-2 నుంచి ఏ-5గా చేర్చారు. అలాగే నెయ్యి సరఫరాదారుల్లో ఒకరిగా ఉన్న వైష్ణవి డెయిరీ సీఈవోను ఏ-8గా పేర్కొన్నారు.కల్తీ నెయ్యి వ్యవహారం వెలుగులోకి రావడంతో నిందితులు ఆధారాలను చెరిపివేసేందుకు ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని సిట్ వెల్లడించింది. విచారణలో ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది.ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు సిట్ తేల్చింది. బోలేబాబా డెయిరీ తమ ఉద్యోగులను అజ్ఞాతంలోకి పంపిందని గుర్తించింది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా ఏఆర్, వైష్ణవి డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని రిమాండ్ రిపోర్టులో తెలిపింది. బోలేబాబా డెయిరీ నెయ్యిని తమ పేరిట టీటీడీ సరఫరా చేశారని గుర్తించింది.కమీషన్ తీసుకొని బోలేబాబా డెయిరీ నెయ్యిని టీటీడీకి సరఫరా చేశారని పేర్కొంది. కల్తీ నెయ్యి కేసులో నిందితులు విచారణకు సహకరించలేదని సిట్ తెలిపింది. ఈ కేసులో మిగతా వారి ప్రమేయంపై ఆరా తీస్తున్నామని సిట్ బృందం పేర్కొంది. మరిన్ని కీలక ఆధారాలతో త్వరలో మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తిరుమలలో లడ్డూ తయారీల కోసం వినియోగించే నెయ్యిలో కల్తీకి పాల్పడిన ఘటనలో నలుగురిని సిట్ అరెస్ట్ చేసింది. గత ఏడాది దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ వ్యవహారంలో సుప్రీం కోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. సీబీఐ జేడీ పర్యవేక్షణలో సిట్ కొద్దినెలలుగా దర్యాప్తు చేస్తోంది. ఆదివారం లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యి కల్తీ వ్యవహారంలో 4గురిని సీబీఐ దర్యాప్తు బృందం అరెస్ట్ చేసింది.భోలే బాబా డైరీకి (రూర్కీ, ఉత్తరాఖండ్) డైరెక్టర్లుగా పనిచేసిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డైరీ(పూనంబాక) సీఈవో అపూర్వ వినయ్ కాంత్ చావ్డా, ఏఆర్ డైరీ(దుండిగల్) ఎండి రాజు రాజశేఖరన్ లను అరెస్టు చేశారు. క్రైం నెంబర్ 470/24లో అరెస్టు చేసి నిందితులను తిరుపతి కోర్టులో హాజరు పరిచారు. ఏఆర్ డైరీ పేరుతో నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న వైష్ణవి డైరీ ప్రతినిధులు ఆ తర్వాత అక్రమాలకు పాల్పడ్డారు.ఏఆర్ డెయిరీ పేరు ముందు పెట్టి తప్పుడు డాక్యుమెంట్లు, సీళ్లు ఉపయోగించి వైష్ణవి డైరీ టెండర్ కథ నడిపించినట్టు గుర్తించారు. రూర్కీలోని భోలే బాబా దగ్గర నుంచి నెయ్యి తెప్పించినట్లు వైష్ణవి డెయిరీ దొంగ రికార్డులు సృష్టించింది. భోలే బాబా డైరీకి ఇంత మొత్తంలో నెయ్యి సరఫరా సామర్థం లేదని విచారణలో గుర్తించారు. మూడు డెయిరీలకు చెందిన నలుగురు అరెస్టు చేశారు.రూర్కీలో ఉన్న బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్(45), పోమిల్ జైన్(47).. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెనుమాకలో ఉన్న వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ సీఈవో అపూర్వ వినయ్‌కాంత్ చావ్డా (47), తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజు రాజశేఖరన్(69)లను అరెస్టు చేశారు.

# తిరుపతిని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి,తిరుపతిని టూరిజం హబ్ గా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పరుస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతి - ప్రయాగ్ రాజ్ ప్యాకేజి టూర్ బస్సును మంగళవారం ఉదయం అలిపిరి గరుడా సర్కిల్ వద్ద జెండా ఊపి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. మహాకుంభమేళలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే విధంగా మంగళవారం, బుధవారంతో పాటు ఈనెల 18వ తేదీ పర్యాటక శాఖ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు.144 ఏళ్ళకు ఒకసారి వచ్చే మహాకుంభమేళను ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేశారని ఆయన చెప్పారు. మహాకుంభమేళలో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరిస్తే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వామని ఆయన తెలిపారు.

# ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే కొలెస్ట్రాల్ కరిగిపోవాల్సిందే.. ఇలా ట్రై చేస్తేనే!




ధనియాలు సాధారణంగా మనందరికీ తెలిసిన ఒక సుగంధ ద్రవ్యం. వీటిని కూరల్లో వేస్తే మంచి రుచి వస్తుంది. అయితే ధనియాలలో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. వీటిల్లో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్ పుష్కలం. ధనియాలను ఆహారంలోనే కాదు.. వాటిని నీటిలో నానబెట్టి ఆ నీరును తాగుతారు. ధనియాల నీరు తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ఆయుర్వేదంలో ప్రాచీన కాలం నుండి ఉపయోగించబడుతోంది. ధనియాలో ఉండే ఔషధ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. దీనిని ప్రత్యేకంగా తెల్లవారుజామున తాగడం వల్ల శరీరానికి మరిన్ని లాభాలు పొందవచ్చు. జీర్ణక్రియకు సహాయపడుతుంది: ధనియాల నీరు జీర్ణక్రియకు చాలా మంచిది. ఇది కడుపులో మంటను తగ్గిస్తుంది . అజీర్ణాన్ని నివారిస్తుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శివరాత్రి నుండి లక్ష్మీదేవికి ఇష్టమైన ఈ రాశుల పంట పండుతుంది! రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ధనియాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. ధనియాల నీరు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మనం తరచుగా అనారోగ్యానికి గురికాకుండా ఉంటాము. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది: ధనియాల నీరు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా మంచిది. ధనియాలు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి, దీని వలన రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. గుండెకు మంచిది: ధనియాల నీరు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. ధనియాలలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండెకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. "కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!" చర్మానికి మంచిది: ధనియాల నీరు చర్మానికి కూడా చాలా మంచిది. ఇది చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. మొటిమలను నివారిస్తుంది. ధనియాలలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి, ఇవి చర్మ వ్యాధులను నివారించడానికి సహాయపడతాయి. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: ధనియాల నీరు బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇది జీవక్రియను పెంచుతుంది . కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. ధనియాలలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండినట్లు అనిపించేలా చేస్తుంది. దీని వలన మనం తక్కువ ఆహారం తీసుకుంటాము. అంతే కాకుండా ధనియాల నీరు కంటికి కూడా మంచిది. ఇది కంటి చూపును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది జుట్టుకు కూడా మంచిది. ఇది జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. "నల్ల మిరియాలతో బరువుకు చెక్.. నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు!" ధనియాల నీరు ఎలా తయారు చేయాలి: ధనియాల నీరు తయారు చేయడం చాలా సులభం. మీరు ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా ధనియాల పొడిని కలపాలి. మీరు కావాలనుకుంటే కొంచెం తేనె కూడా కలుపుకోవచ్చు. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ధనియాల నీరు ఆరోగ్యానికి చాలా మంచిది, కానీ మీరు ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతుంటే, ధనియాల నీరు తాగే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# నల్ల మిరియాలతో బరువుకు చెక్.. నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు!



మనం ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేసే వాటిలో మనం ఇంట్లో నిత్యం వినియోగించే మసాలా దినుసులు ఎంతో బాగా పనిచేస్తాయి. వాటిల్లో నల్ల మిరియాలకు ఉన్న స్థానం అంతా ఇంతా కాదు. నల్లమిరియాలలో అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. నల్ల మిరియాలను ప్రతిరోజు మన డైట్ లో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మరి వాటిని గురించి ప్రస్తుతంతెలుసుకుందాం. నల్ల మిరియాలలో ఫుల్ పోషకాలు నల్ల మిరియాలలో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ బి తో పాటు సెలీనియం ఉంటుంది. నల్ల మిరియాల లో పెప్పరిన్ అనే ఖనిజాలు ఉంటాయి. ఈ పెప్పరీన్ మన శరీరం మెటబాలిజం రేటును పెంచుతుంది. శరీరంలో చెడు కొవ్వు పేరుకుపోకుండా కాపాడుతుంది. బరువు తగ్గాలని భావించే వారికి నల్ల మిరియాలు బరువు తగ్గడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుందిఎంతమంది ప్రియుడులను మారుస్తావ్ తల్లి..! టీమిండియా క్రికెటర్ మాజీ భార్య సంచలనం నల్ల మిరియాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు నల్లమిరియాలను ఆహారంలో భాగంగా చేర్చుకోవడం వల్ల మన జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. నల్ల మిరియాలు తినడం వల్ల కడుపులో అజీర్తి, గ్యాస్, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇక నల్ల మిరియాలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ రాకుండా కాపాడుతుంది. ఫ్రీ రాడికల్ డామేజ్ కాకుండా నివారిస్తుంది. నల్లమిరియాలు గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. కాన్సర్ రాకుండా నిరోధిస్తాయి. సీజనల్ వ్యాధులు, ఆస్తమా నుండి కాపాడే నల్ల మిరియాలు నల్ల మిరియాలలో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. నల్ల మిరియాల లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మన ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తాయి. నల్లమిరియాలను డైట్ లో భాగంగా చేర్చుకోవడం వల్ల సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటాయి.ఆస్తమా, బ్రోన్కైటీస్ వ్యాధులు ఉన్నవాళ్లు నల్లమిరియాలను తమ డైట్లో భాగంగా చేసుకుంటే మంచిది. వృద్ధాప్యం త్వరగా రాకుండా నల్ల మిరియాలతో చెక్ నల్ల మిరియాలు మన చర్మ ఆరోగ్యాన్ని కూడా కాపాడతాయి. వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా చేస్తాయి. నల్ల మిరియాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకుంటే చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇన్ని ప్రయోజనాలు ఉన్న నల్లమిరియాలను ప్రతిరోజు క్రమం తప్పకుండా తీసుకొని అన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.

# బాడీ లోషన్ వాడుతున్నారా? అయితే ఒక్కసారి వీటిని తప్పక గుర్తించుకోండి!



చర్మం పొడిబారడం చాలా మంది ఎదుర్కొనే సమస్య. ఇది ముఖ్యంగా శీతాకాలంలో, తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువగా కనిపిస్తుంది. చర్మం తేమను కోల్పోతే, పొడిదనంతో పాటు, చర్మం అసౌకర్యం గురికావడం వంటి సమస్యలు వస్తాయి. పొడిబారిన చర్మాన్ని మృదువుగా, తేమతో నిండినట్లు ఉంచడానికి బాడీ లోషన్ ఉపయోగించడం చాలా మంచిది. ఇవి చర్మాన్ని తేమగా ఉంచడానికి , పొడిబారడాన్ని నివారించడానికి సహాయపడుతుంది. అయితే, బాడీ లోషన్ రాసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. సరైన బాడీ లోషన్ ఎంచుకోండి: మీ చర్మ రకానికి సరిపోయే బాడీ లోషన్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. పొడి చర్మం కోసం, మీరు మాయిశ్చరైజింగ్ పదార్థాలు అధికంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. జిడ్డుగల చర్మం కోసం, మీరు తేలికపాటి ,జిడ్డు లేని బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. సున్నితమైన చర్మం కోసం, మీరు సువాసన లేని , చర్మంపై సున్నితంగా ఉండే బాడీ లోషన్‌ను ఎంచుకోవాలి. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ స్నానం చేసిన వెంటనే రాయండి : బాడీ లోషన్ రాసే ముందు మీ చర్మాన్ని శుభ్రంగా ఉంచడం ముఖ్యం. మీ చర్మాన్ని శుభ్రం చేయడానికి మీరు తేలికపాటి సబ్బును ఉపయోగించవచ్చు. అంతే కాకుండా స్నానం చేసిన వెంటనే మీ చర్మం ఇంకా తేమగా ఉన్నప్పుడు బాడీ లోషన్ రాయడం ఉత్తమం. ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది. బాడీ లోషన్‌ను మసాజ్ చేయండి: బాడీ లోషన్‌ను మీ చర్మానికి మసాజ్ చేయడం వల్ల అది చర్మంలోకి బాగా గ్రహించబడుతుంది. ముఖ్యంగా మోచేతులు , మోకాళ్ళు సాధారణంగా పొడిగా ఉంటాయి. ఈ ప్రాంతాలపై ఎక్కువ శ్రద్ధ వహించడం మరియు ఎక్కువ బాడీ లోషన్ రాయడం ముఖ్యం. రాత్రిపూట బాడీ లోషన్ రాయడం వల్ల మీ చర్మం రోజంతా తేమగా ఉంటుంది. సన్‌స్క్రీన్ లోషన్: గోరువెచ్చని నీటితో స్నానం చేయండి. వేడి నీరు మీ చర్మం నుండి సహజ నూనెలను తొలగిస్తుంది. దానిని పొడిగా చేస్తుంది. మీ చర్మాన్ని తేమగా ఉంచడానికి పుష్కలంగా నీరు త్రాగండి. పొడిబారిన చర్మానికి కారణమయ్యే కఠినమైన సబ్బులు, ఉత్పత్తులను ఉపయోగించడం మానుకోండి. మీ చర్మాన్ని సూర్యుని నుండి రక్షించండి. పొడిబారిన చర్మం సూర్యకాంతికి త్వరగా రేడియేషన్‌ను గ్రహిస్తుంది. కాబట్టి, సన్‌స్క్రీన్ అప్లై చేయడం చాలా ముఖ్యం.

# రాత్రిపూట మటన్ తింటున్నారా? ఈ విషయాలు తెలుసుకోండి!!

చాలామంది మాంసాహార ప్రియులు మటన్ ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు. అయితే మటన్ లో ఉండే పోషకాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయి అనే విషయం అయినప్పటికీ ఎక్కువగా మటన్ తినడం మాత్రం మంచిది కాదు. ఇక మటన్ తినడానికి కూడా నిర్దిష్టమైన సమయం ఉంటుంది. నైట్ మటన్ తింటున్నారా ? రాత్రిపూట మటన్ తింటే కొన్ని రకాల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. రాత్రిపూట మటన్ తినడం మంచిదా కాదా? ఒకవేళ తింటే వచ్చే సమస్యలేమిటి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. రాత్రిపూట మటన్ తినడం అది కూడా చాలా లేట్ నైట్ లో మటన్ తినడం మంచిది కాదు. మటన్ జీర్ణం కావడానికి చాలా సమయం తీసుకుంటుంది. 47 ఏళ్ల ముసలి సీఎంను రహస్యంగా పెళ్లి చేసుకున్న నందమూరి హీరోయిన్ రాత్రి మటన్ తింటే ఈ ఇబ్బందులు రాత్రి పూట మన జీర్ణ వ్యవస్థ నెమ్మదిగా పనిచేస్తుంది. కాబట్టి మటన్ తింటే అది త్వరగా జీర్ణం కాక కడుపులో అసౌకర్యంగా ఉంటుంది. కడుపు ఉబ్బరంగాను, మలబద్ధకం వంటి సమస్యలు రాత్రిపూట మటన్ తింటే వస్తాయి. మటన్ జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. మటన్ జీర్ణం కాకపోవడం వల్ల మన నిద్రకు కూడా అంతరాయం ఏర్పడుతుంది. మటన్ తో గుండె జబ్బుల ప్రమాదం ప్రశాంతంగా నిద్ర పోకపోతే దాని ప్రభావం మరుసటి రోజు మన శరీరం పైన కచ్చితంగా ఉంటుంది. ఇక మటన్ లో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట మనం శారీరక శ్రమ చేయము కాబట్టి ఈ కొవ్వు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి దోహదం చేస్తుంది. ఇది మనకు గుండెజబ్బుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అర్హులకు అందడం లేదా జాప్యం ఎక్కడ జరుగుతోంది5 రాత్రి మటన్ తింటే చాలా అనారోగ్యసమస్యలు మటన్ లో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇది మన రక్తపోటును పెంచటానికి కారణం అవుతుంది. ఇక మటన్ ఎక్కువగా తినడం వల్ల డయాబెటిస్ బాధితులుగా మారే ప్రమాదం కూడా ఉంటుంది. కొన్ని అధ్యయనాలు ప్రకారం మటన్ ఎక్కువగా తినే వారిలో కొన్ని రకాల క్యాన్సర్లు కూడా వచ్చే ప్రమాదం ఉంది. మటన్ ఎక్కువగా తినే వారిలో కీళ్ల నొప్పులు, గౌట్ వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. "వీర్యంతో సౌందర్యం... సెలబ్రిటీల బ్యూటీ రహస్యం! " మటన్ తినే విషయంలో జాగ్రత్త ముఖ్యంగా రాత్రిపూట మటన్ తినడం అంత మంచిది కాదు. ఒకవేళ మటన్ తినాలి అనుకున్నా చాలా మితంగా నిర్దిష్ట సమయంలోనే తినాల్సిన అవసరం ఉంది. ఇక మటన్ ప్రియులు ఈ విషయాన్ని గుర్తుంచుకొని మటన్ తినే విషయంలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.




# వాముతో ఫుల్ ఆరోగ్యం... వారెవ్వా అనిపించే హెల్త్ బెనిఫిట్స్!

మన ఆరోగ్య రక్షణ కోసం మన ఇంట్లోనే మనకు ఉపయోగపడే ఎన్నో రకాల పదార్థాలు ఉన్నాయి. అయితే వాటి అన్నిటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అటువంటి వాటిలో వాము చాలా ముఖ్యమైనది. వాములో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు, యాంటీ మైక్రో బయల్ లక్షణాలు ఉంటాయి. వాముతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవి ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. వాముతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు వాము జీర్ణక్రియకు ఎంతో మంచిది. అజీర్ణం సమస్యతో బాధపడే వారికి, గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడే వారికి, వాము ఎంతో బాగా ఉపయోగపడుతుంది. వాములోని థాయ్మోల్ అనే సమ్మేళనం అజీర్ణం, ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించి జీర్ణ క్రియకు మనకి ఎంతో బాగా దోహదం చేస్తుంది. వాము రక్తపోటును తగ్గిస్తుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు వామును ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో దోహదం చేస్తుంది. శివరాత్రి నుండి లక్ష్మీదేవికి ఇష్టమైన ఈ రాశుల పంట పండుతుంది! హైబీపీతో పాటు ఈ అనారోగ్య సమస్యలకు వాముతో చెక్ అధిక రక్తపోటు సమస్యతో బాధపడే వారికి, స్ట్రోక్ మరియు గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. వామును తీసుకుంటే అది రక్తప్రసరణ మెరుగుపరిచి హైబీపీని తగ్గిస్తుంది. వామును ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ట్రై గ్లిజరైడ్స్, ఎల్డిఎల్ కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వాము చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. జలుబు. దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్న వారు వామును తీసుకుంటే చాలా ఫలితం ఉంటుంది. ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాలను రాకుండా చేసే వాము వాము దగ్గు, జలుబు వంటి, శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వామ్ వాటర్ తాగడం వల్ల మనకు సహజంగా వచ్చే ఇన్ఫెక్షన్లు,



వైరస్ ల నుంచి ఉపశమనం కలుగుతుంది. వాము బ్యాక్టీరియాలతోనే ఇన్ఫెక్షన్లతోనూ పోరాటం చేస్తుంది. వాములో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు, ఈకొలి, సాల్మొనెల్లా వంటి హానికరమైన సూక్ష్మజీవులను ఎదుర్కోవడంలో వాము ఎంతగానో దోహదం చేస్తుంది. అర్హులకు అందడం లేదా జాప్యం ఎక్కడ జరుగుతోంది 5 పళ్ళ సమస్యలు, ఆర్థరైటిస్ వంటి వాటికి వాముతో రిలీఫ్ వామును ఉపయోగించడం వల్ల పంటి నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. చిగుళ్ల ఇన్ఫెక్షన్ నుండి, నోటి ఇన్ఫెక్షన్లను కూడా వాము సమర్థవంతంగా తగ్గిస్తుంది. వాము తీసుకుంటే ఆర్థరైటిస్ నుండి ఉపశమనం కలుగుతుంది . కీళ్లల్లో వాపు వల్ల వచ్చే ఆర్థరైటిస్ సమస్య నుండి వాము కాపాడుతుంది. వాము వాపు తగ్గించడంలోనూ ఆర్థరైటిస్ తో సంబంధం ఉన్న నొప్పిని తగ్గించడంలోనూ ఎంతో బాగా ఉపయోగపడుతుంది.




# వచ్చే జన్మలో ఆ హీరోయిన్ గా పుట్టాలనుంది: అనిల్ రావిపూడి



పటాస్ సినిమాతో డైరెక్టర్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన అనిల్ రావిపూడి ఆ తర్వాత స్టార్ హీరోలతో సినిమాలను చేసుకుంటూ వారితో కామెడీ పండిస్తూ ఫ్యామిలీ ఆడియన్స్ ను టార్గెట్ చేసి సినిమాలు తీసి సూపర్ హిట్లు అందుకుంటూ వస్తున్నాడు. టాలీవుడ్ లో ఇప్పటివరకు అపజయమెరగని డైరెక్టర్ గా రాజమౌళి తర్వాత అనిల్ రావిపూడినే ఉన్నాడు. తాజాగా మొన్న సంక్రాంతికి విక్టరీ వెంకటేష్ తో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అనిల్. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ట్రయాంగిల్ లవ్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 300 కోట్లకు పైగా వసూలు చేసి కలెక్షన్ల వర్షం కురిపించింది. ఈ సినిమా వల్ల నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు ప్రతీ ఒక్కరూ లాభపడ్డారు. ంశ్రీబనీ సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత అనిల్, మెగాస్టార్ చిరంజీవితో ఓ కామెడీ ఎంటర్టైనర్ ను చేయనున్నట్టు ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి అనిల్- చిరంజీవి సినిమాను నిర్మించనున్నాడు. త్వరలోనే ఆ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ను అనిల్ మొదలుపెట్టనున్నాడని సమాచారం. ఇదిలా ఉంటే రీసెంట్ గా విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న లైలా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు చిరంజీవి చీఫ్ గెస్టుగా హాజరవగా, అనిల్ రావిపూడి కూడా మరో గెస్టుగా వచ్చాడు. ఈవెంట్ లో యాంకర్ సుమ వచ్చే జన్మలో ఆడపిల్లగా పుట్టే ఛాన్స్ ఉంటే ఏ హీరోయిన్ గా పుట్టాలనుకుంటున్నారని అనిల్ ను అడింది. దానికి అనిల్ చెప్పిన సమాధానం ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. అప్పటి జెనరేషన్ లో అయితే శ్రీదేవి లాగా అని, ఇప్పుడైతే తమన్నా లాగా పుట్టాలని కోరుకుంటున్నట్టు అనిల్ సమాధానం చెప్పడంతో అక్కడ మొత్తం అరుపులు, కేకలు వినిపించాయి. దీన్ని బట్టి చూస్తుంటే అనిల్ కు శ్రీదేవి, తమన్నా అంటే ఇష్టమని అర్థమవుతుంది. ఇక లైలా విషయానికొస్తే విశ్వక్ సేన్ రెండు పాత్రల్లో కనిపించిన ఈ సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ కానుంది.

# 'తండేల్' కోసం ఫిబ్రవరి 14 న రిపీటెడ్ లవర్స్!



నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన 'తండేల్' భారీ విజయం దిశగా దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సినిమా 50 కోట్లకు పై గా వసూళ్లను సాధించించి వంద కోట్ల వసూళ్ల దిశగా అడుగులు వేస్తోంది. సినిమా భారీ విజయం సాధించడంతో టీమ్ అంతా ఎంతో సంతోషంగా కనిపిస్తుంది. చాలా కాలం తర్వాత చైతన్య కి మరో బ్లాక్ బస్టర్ పడటంతో అక్కినేని కుటుంబం సహా, అభిమానులంతా ఎంతో ఎగ్జైట్ మెంట్ కి గురవుతున్నారు. అనిల్ రావిపూడి ముఖ్యంగా ఈసినిమా చందు మొండేటి అన్నట్లు ప్రేమికులకు బాగా కనెక్ట్ అవుతుంది. రిలీజ్ కి ముందే రిపీటెడ్ లవర్స్ ఈ సినిమాకి ఉంటారని చెప్పారు. ఆయన చెప్పినట్లే ప్రేమికుల హృదయాల్ని సినిమా హత్తుకుంటుంది. ప్రేమికుల ఎడబాటును..భావోద్వేగాలను చందు ఆవిష్కరించిన తీరుకు ప్రేమికులంతా ఫిదా అవుతున్నారు. ఓ భగ్న ప్రేమికుడు అయితే థియేటర్లో తన ప్రేయసిని గుర్తు చేసుకుని ఎంతో ఎమోషనల్ కు గురయ్యాడు. ఇప్పటికే ఆ వీడియో నెట్టింట కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. మేనల్లుడితో ధనుష్ లవ్ గేమ్ ఇక ఈ సినిమాకు ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం మరింత కలిసొచ్చే రోజుగా చెప్పాలి. ప్రేమికుల దినోత్సవం వస్తోన్న రోజుల్లోనే సినిమా రిలీజ్ అవ్వడం కూడా కలిసొస్తుంది. ఫిబ్రవరి 14కి ఇంకా నాలుగు రోజులు సమయం ఉంది. ఈ నేపథ్యంలో ఆ స్పెషల్ డేని జంటలు తండేల్ థియేటర్లో ఆస్వాదించాలని ప్లాన్ చేసుకుంటున్నారట. లవర్స్ డే రోజున పబ్లిక్ పార్కుల్లో...ప్రదేశాల్లో ప్రేమికులు కనిపించడానికి వీలు లేదు. పెళ్లి రోజు మహేష్ పోస్ట్ వైరల్ అలా కనిపిస్తే వివిధ సంఘాలు పెళ్లిళ్లు చేసేస్తుంటారు. ప్రముఖంగా మేజర్ సిటీస్ లో ఈ సమస్య తలెత్తుతుంది. అదే థియేటర్లో అయితే ఎలాంటి సమస్య ఉండదు. ప్రేమికుల రోజున లవ్ స్టోరీ చూస్తే అదో మెమోరీగానూ మిగిలి పోతుంది. ఈ నేపథ్యంలో వెలెంటైన్స్ డే రోజున చాలా మంది ప్రేమికులు తండేల్ థియేటర్లో ఉండే అవకాశం ఉంటుంది. ఇప్పటికే చాలా మంది ప్రేమికులు తండేల్ వీక్షించారు. కానీ ఫిబ్రవరి 14న రి రిపీటెడ్ లవర్స్ ఎక్కువగా ఉంటారని మేకర్స్ కూడా భావిస్తున్నారు.

# 'జాబిలమ్మ నీకు అంత కోపమా' ట్రైలర్.. మేనల్లుడితో ధనుష్ లవ్ గేమ్


సౌత్ ఇండస్ట్రీలో హీరో ధనుష్ క్రేజ్ అంతకంతకూ పెరుగుతూనే ఉంది. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నాడు. నటనలో కూడా ఓ ప్రత్యేకమైన స్టైల్ ను ఏర్పరుచుకున్న ధనుష్, దర్శకుడిగానూ తన ప్రతిభను నిరూపించుకుంటున్నాడు. ఇప్పుడు మూడోసారి దర్శకుడిగా వ్యవహరిస్తూ తన క్రియేటివ్ టాలెంట్‌ను మరోసారి చాటేందుకు సిద్ధమయ్యాడు. "జాబిలమ్మ నీకు అంత కోపమా" పేరుతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయబోతున్నారు అనిల్ రావిపూడి తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్స్ ద్వారా సినిమా విడుదల కాబోతోంది. ఇక ఇటీవల విడుదలైన తెలుగు ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇందులో హీరో చెప్పిన "జాలీగా రండి.. జాలీగా వెళ్లండి" అనే డైలాగ్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి సంబంధించిన మరో విశేషం ఏమిటంటే, ఇందులో ధనుష్ తన అక్క కొడుకు పవిష్‌ను హీరోగా పరిచయం చేస్తున్నాడు. పవిష్ సరసన అనికా సురేంద్రన్ నటించగా, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, సతీష్, వెంకటేష్, రమ్య రంగనాథన్ వంటి ప్రముఖ నటీనటులు కూడా ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు అంతేకాకుండా, ప్రియాంక మోహన్ "గోల్డెన్ స్పారో" పాటలో గెస్ట్ రోల్ చేయడం కూడా ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది. యూత్‌ను ప్రధానంగా టార్గెట్ చేస్తూ తీసిన ఈ చిత్రంలో సరికొత్త లవ్ గేమ్ ఉన్నట్లు అనిపిస్తోంది. ప్రేమ, భావోద్వేగాలతో పాటు కామెడీ సమపాళ్లలో మేళవిస్తూ తెరకెక్కినట్లు కనిపిస్తోంది. నార్మల్ స్టోరీ లైన్ లోనే కొత్త తరహా ఎలిమెంట్స్ ను హైలెట్ చేసినట్లు తెలుస్తోంది. లవ్ కి, లవ్ ఫెయిల్యూర్ కి మధ్యలో ఉండే ఎమోషన్స్ తో అబ్బాయి ప్రేమకథగా ఉండనున్నట్లు అర్థమవుతుంది పెళ్లి రోజు మహేష్ పోస్ట్ వైరల్ అలాగే ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ పెళ్లిలో అబ్బాయి ఎదుర్కొనే అనుభవాలను డిఫరెంట్ గా చూపించనున్నట్లు అర్థమవుతుంది. నిర్మాణ సంస్థ వుండర్ బార్, ఖీఐ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై రూపొందిన ఈ సినిమా ఇప్పటికే తమిళ ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పరచుకుంది. ధనుష్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రానికి సంబంధించి ప్రతి అప్డేట్‌కి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లవ్ స్టోరీలకు కొత్తదనం ఇస్తూ, వినోదాత్మకంగా తెరకెక్కించే ధనుష్ స్టైల్ ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలుస్తుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. విడుదలైన ట్రైలర్‌కి అనూహ్య స్పందన వస్తుండటంతో, ఈ సినిమా ధనుష్‌కు దర్శకుడిగా మరొక విజయాన్ని అందిస్తుందనే నమ్మకంతో యూనిట్ ఉంది. గతంలో "పా పాండి"తో కుటుంబ ప్రేక్షకుల మనసు దోచుకున్న ధనుష్, ఇప్పుడు "జాబిలమ్మ నీకు అంత కోపమా"తో యూత్‌ను టార్గెట్ చేశాడు. సినిమాటోగ్రఫీ, సంగీతం కూడా సినిమాకి హైలైట్ అవుతాయని సమాచారం.






# వైజాగ్, హైదరాబాద్ షెడ్యూల్స్ తో ముగింపు!

సూపర్ స్టార్ రజనీకాంత్ 171 చిత్రం 'కూలీ' లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఇందులో రజనీ గోల్డ్ స్మగ్లర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన రజనీ ఫస్ట్ లుక్ సహా ప్రచార చిత్రాలన్నీ భారీ బజ్ ని తీసుకొచ్చాయి. ఈ సినిమా కొన్ని నెలలుగా సెట్స్ లోనే ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా షూటింగ్ ముగింపు దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది.అనిల్ రావిపూడి ప్రస్తుతం షూటింగ్ చెన్నైలో జరుగుతోంది. చెన్నై విమానశ్రయంలో రజనీకాంత్ పై కీలక సన్నివేశాలు చిత్రీక రించారు. దీంతో అక్కడ షెడ్యూల్ ముగిసినట్లు తెలుస్తోంది. త్వరలో వైజాగ్ లో కొత్త షెడ్యూల్ మొదలవుతుంది. అక్కడ కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారుట. వైజాగ్ లోనే పది రోజులకు పైగా షూటింగ్ చేస్తారని సమాచారం. అనంతరం అదే షెడ్యూల్ లోభాగంగా హైదరాబాద్ లో నూ కొంత పార్టు షూటింగ్ కంటున్యూటీగా ఉంటుందని తెలుస్తోంది.అలాగే ఇదే నెలలో సినిమాకి సంబంధించిన తొలి గ్లింప్స్ రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై వచ్చే వారంలో స్పష్టత వస్తుందని సమాచారం. ఈ చిత్రాన్ని మేలో రిలీజ్ చేయాలని తొలుత ప్లాన్ చేసారు. అయితే షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు అనుకున్నటైమ్ లో పూర్తిచేయగల్గితేనే మే లో రిలీజ్ అవుతుంది. లేదంటే? చిత్రాన్ని ఆగస్టులో నే రిలీజ్ చేయాలని మరో ప్రపోజల్ కూడా తెరపైకి వస్తోంది. ఈ సినిమా రిలీజ్ కోసం రజనీకాంత్ కూడా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నారు. 'ఖైదీ', 'విక్రమ్' తర్వాత లోకేష్ తో సినిమా చేయాలని పట్టుబట్టి మరీ రజనీకాంత్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం రజనీ ఆన్ సెట్స్ లో అంతే కష్ట పడుతున్నారు. వయసు మర్చిపోయి మరీ రజనీకాంత్ యాక్షన్ సన్నివేశాల్లో ఎంతో ఎఫెర్ట్ పెట్టి పని చేస్తున్నారు.



## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



శ్రీశైలం(విజయ సారథి):లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారం మరియు షష్ఠిని పురస్కరించుకుని మంగళవారంఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి ఆకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో ఇంకా ప్రారంభం కానీ 47 యూనిట్లను రద్దు చేయండి

**వాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకోండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

అనంతపురం(విజయ సారథి):రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో ఇంకా ప్రారంభం కాని 47 యూనిట్లను రద్దు చేస్తూ,వాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు.మంగళ వారం మధ్యాహ్నం రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని స్థానిక కలెక్టర్ బంగ్లాలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జూమ్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ నిర్వహించగా, స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి,కళ్యాణ దుర్గం ఆర్డీవో వసంత బాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోనీ, కమిటీ మెంబర్లు ప్రసాద్, ఇబ్రహీం, రాయదుర్గం తహశిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.×రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ యొక్క వివరములను మరియు ప్రస్తుత స్థితిగతులను మరియు తీర్మానముకై ఉంచిన అంశములను జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో ఇంకా ప్రారంభం కానీ 47 యూనిట్లను రద్దు చేస్తూవాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో వీధి దీపాలు వెలిగేలా సంబంధిత పంచాయతీ అధికారులకు ఆదేశాలిచ్చి మరమ్మత్తులు చేయించాలని కళ్యాణదుర్గం ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. అలాగే రాయదుర్గంలో అరవింద్ కంపెనీవారు వారి యూనిట్ను నెలకొల్పేందుకు కోరుతున్న భూమిని పార్కు నందు గాని లేదా రాయదుర్గంలో ఏపీఐఐసి వారి వద్ద ఉన్న భూముల నుండి కేటాయింపు చేసేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదుపరి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని రాయదుర్గంలో ఏర్పాటు చేయాల్సిందిగా జోనల్ మేనేజర్ కు కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు ప్రవేశపెట్టిన తీర్మానాలు: రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ నందు ఇదివరకే (47) మంది యూనిట్ హోల్డర్లకు ప్లాట్లను కేటాయించబడి నేటికిని యూనిట్లను ప్రారంభించలేనటువంటి వారి ప్లాట్లను నిబంధనలకు లోబడి కాన్సెల్ చేయుటకు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి, అనంతపురము వారు తీర్మానం ప్రవేశ పెట్టగా ఇందు విషయమై ఏదైనా కంపెనీ అక్కడ కొనుగోలు చేయుటకు మరియు యూనిట్ ఏర్పాటు చేయుటకు ఆసక్తిగా ముందుకు వచ్చే అవకాశం ఉన్నదా అని విచారించి, ంఖఎఎఅ వారిని సంప్రదించి నిబంధనలకు లోబడి సదరు ప్లాట్ల కేటాయింపును రద్దు చేయుటకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్/చైర్మెన్ అనంతపురము వారు ఆమోదించారు.రద్దు చేసిన ప్లాట్లను ఆసక్తి గల ఔత్సాహిక పారిశ్రామికులకు కేటాయించుట కొరకు మరియు ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణముగా ఫ్లాట్ల ధరను నిర్ణయించుట కొరకు, నోటిఫై చేసి కొత్త అప్లికేషన్ తీసుకొనవలసిందిగా సూచించారు.రద్దు చేసిన ప్లాట్లను ఆసక్తి గల ఔత్సాహిక పారిశ్రామికులకు ఒకరికే 4 లేక 5 ప్లాట్లను కేటాయించుట కొరకు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అనంతపురము వారు ంఖఎఎఅ వారితో సంప్రదించి నిబంధనలమేరకు నిర్వర్తించవలసినదిగా (ఎగ్జిక్యూట్ చెయ్యవలసినదిగా) ఆదేశించారు,కొత్తగా కేటాయించిన ప్లాట్లు కు సంబందించి ఒక సంవత్సరము కాలము లోపల తమకు కేటాయించిన ఫ్లాట్ల నందు యూనిట్లను ప్రారంబించుటకు గడువును ఇస్తూ తీర్మానించడమైనది.కాన్సెల్ చేయబడే ప్లాట్లకు ఇదివరకే చెల్లించిన మొత్తమును తిరిగి ఇచ్చు విషయమై తీర్మానమును ప్రవేశ పెట్టగా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అనంతపురము వారు ంఖఎఎఅ వారితో సంప్రదించి నిబంధనలకు లోబడి ముందుకు వెళ్ళాల్సిందిగా తీర్మానించడమైనది.రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ మరియు పామిడి టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి కమిషనర్ చేనేత మరియు జౌళి శాఖ, ఆంధ్ర ప్రదేశ్, మంగళగిరి వారికి బదిలీ చేసిన నిదులను తిరిగి పొందుట విషయమై కమిషనర్ వారికి లేఖను వ్రాయుటకు మరియు కాన్సెల్ చేసిన యూనిట్లకు నిబంధనలకు లోబడి కట్టిన డబ్బును తీరిగి చెల్లించుట విషయమై తీర్మానమును ప్రవేశ పెట్టగా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారు ఆమోదించారు.రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ నందు పవర్ లూమ్, హాండ్ లూమ్ మరియు నిట్టింగ్ లకు సంబంధించిన యూనిట్లను ఏర్పాటు చేయుట కొరకు ఆసక్తి గల పారిశ్రామిక వేత్తలకు యూనిట్లను కేటాయించే విషయమై తీర్మానమును ప్రవేశ పెట్టగా శ్రీ యుత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ అనంతపురము వారు ఈ విషయమై పూర్తి స్పష్టత కు వచ్చిన తర్వాతనే ముందుకు వెళ్లాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పద్మావతి గార్మెంట్ యూనిట్ హోల్డర్ మరియు జిల్లా స్థాయి కమిటీ సభ్యుడు చమ్మ ఇబ్రహిం మాట్లాడుతూ, ఇదివరకే ప్లాట్లను కేటాయించి ఇంకనూ ప్రారంబించని యూనిట్ హోల్డర్లకు చివరిగా ఒక అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ నందు ఒక మీటింగ్ ఏర్పాటు చెయ్యవలసినదిగా జిల్లా కలెక్టర్ ను కోరారు.అలాగే ఆ పార్క్ నందు వీధి దీపాలు వెలగడం లేదని వాటిని కూడా మరమ్మత్తు చేయించాలని కోరారు.కమిటీ మెంబర్ ప్రసాద్ మాట్లాడుతూ,రాయదుర్గం లో అరవింద్ కంపెనీ, బెంగళూరు వారు మూడు ఎకరాల భూమిని అడుగుతున్నారని,తద్వారా 500 మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆసంస్థ పేర్కొందని, వారికి భూమి కేటాయించాల్సిందిగా కలెక్టర్ ను కోరారు.



## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

శ్రీశైలం(విజయ సారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం మంగళవారం మంగళవారం సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది.ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించబడుతున్నాయి.బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి.ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.



## డబ్బులు ఇస్తే ఉద్యోగాలు రావు...

**పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు వస్తాయి ...**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. కర్నూలు(విజయ సారథి):ఏ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు కూడా మధ్యవర్తుల ద్వారా రావు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు.నిరుద్యోగ యువత దళారుల మాటలు నమ్మి, డబ్బులు ఇచ్చి, మోస పోవద్దు . దళారాలు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఆశ కలిగించి, నమ్మించి,మోసాలు చేస్తారు జాగ్రత్తగా ఉండాలని కోరారు.నిరుద్యోగ యువత ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకొని దళారులు మోసాలు చేస్తున్నారని , మోసపోయిన బాధితులు తమకు న్యాయం చేయాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ దృష్టికి తీసుకు వచ్చారు. జిల్లా ప్రజలు , నిరుద్యోగ యువత ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల బారిన పడకుండా ఉండాలని జిల్లా ఎస్పీ మంగళవారం విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ ద్వారా పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తాయన్నారు. సాఫ్ట్ వేర్ జాబ్స్ , బ్యాంకులలో ఉద్యోగాలు , సచివాలయాలలో ఉద్యోగాలు , హోంగార్డు ఉద్యోగాలు , కోర్టు, ఫుడ్ కార్పోరేషన్ లో ఉద్యోగాలంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోతూనే ఉన్నారన్నారు. ఏ ఉద్యోగం అయినా మధ్యవర్తుల ద్వారా రాదు. ఎవరైనా వచ్చి డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామంటే అలాంటివి నమ్మిమోసపోవద్దన్నారు. అమాయకులనే లక్ష్యంగా ఎంచుకుని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దళారులు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఎక్కడైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, డబ్బులు వసూలు చేసే వారి గురించిన సమాచారాన్ని స్థానిక పోలీసు స్టేషన్లో ముందుస్తుగా ఫిర్యాదు చేసి తెలియజేయాలన్నారు.ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై



కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువగా అవుతున్నా కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉద్యోగాల పేరుతో దళారుల మాటలు నమ్మిమోసపోవద్దని, డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని పోటీ పరీక్షలు, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా యువతకు, విద్యార్థులకు, జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి



తెలుగు వార్త, న్యూస్. ఆత్మకూరు డివిజన్ లోని వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం నాడు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ పి.జనార్ధన్ రెడ్డి గారు ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు, మధ్యాహ్నం భోజనము తిని సంతృప్తి వ్యక్తం చేశారు. పదోతరగతి విద్యార్థులు కృషి పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలనికోరారు. ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పదోతరగతి విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి సారించి వంద శాతం ఫలితాలు సాధించాలని కోరారు, ప్రధానోపాధ్యాయుని, ఉపాధ్యాయులను అభినందించారు, అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు మొక్కలు నాటే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు జవహర్ నాయక్ ఉపాధ్యాయులు గాలిబ్ అహమ్మద్,శోభన్ బాబు నాయక్,రాజానాయక్, దాసు,వలిభాష,దాదాపీరా, పుష్ప లత,స్నేహలత,సంజమ్మ,మంజువాణి,సునితా సత్యవాణి,పద్మావతిపాల్గొన్నారు.

## సంఘ సంస్కర్త, ఆర్య సమాజ్ వ్యవస్థాపకుడు స్వామి దయానంద సరస్వతి

**-నేడు ఆయన జయంతి**

19వ శతాబ్దపు ప్రముఖ భారతీయ సంఘసంస్కర్తలలో ఒకరైన దయానంద సరస్వతి ఫిబ్రవరి 12, 1824న గుజరాత్‌లోని టంకర గ్రామంలో జన్మించారు. ఈయన అసలుపేరు మూలశంకర్. వేద సంప్రదాయంలో హిందూసంస్కృతిని పరిరక్షించడంలో కృషిచేయడమే కాకుండా 1975లో అర్యసమాజ్ అనే సంస్థను స్థాపించి ప్రసిద్ధి చెందినాడు. ఈయన గురువు విరజానందస్వామి. భారతదేశం భారతీయులకే అనే స్వరాజ్ నినాదాన్ని మొదటిసారిగా ప్రవచించినది ఈయనే.ధర్మం పేరిట జరిగే మోసాలు మూఢనమ్మకాలు గ్రహించి 1846లో భగవంతుడిని వెతకడానికి ఇల్లు వదిలి వెళ్లాడు. ఈ ప్రయాణంలో ఎందరో యోగులు మునుల సాంగత్యంలో గడిపి దయానంద అన్న నామం పొందాడు. భగవంతుని తపనలో భ్రమిస్తూ మథురలోని స్వామి విరజానంద సరస్వతి వద్దకు చేరుకున్నాడు. అక్కడే వేదోపనిషత్తులను ఔపోసనం పట్టి గురువు ఆజ్ఞ మేరకు దేశమంతట ప్రబోధించుటకు బయలుదేరాడు. ప్రయాణ మార్గమున దేశ స్థితిగతులు, దీనమైన శోచనీయమైన హిందు సమాజమును అవగాహన చేసుకున్నాడు. భారతావని బ్రిటిష్ పాలనలో ఉంది, ఒకప్పుడు విశ్వమానవ సామ్రాజ్యానికి, ధర్మ సంస్కృతులకు కేంద్రమైన భారతదేశం ఆ స్మయంలో అపారమైన దరిద్రంలో స్వయం వినాశనానికి పరుగులెడుతుండడం చూసి శోకించాడు. హిందు సమాజం ఎటువైపు నుండి చూసినా కుల, మత వర్గ విభేదాలతో ఖండములగుచున్నది. అంధ విశ్వాసం, అంటరానితనం, సతి, బాల్య వివాహాలు ధర్మం పేరుతో జరుగుతున్న అవాంఛనీయమైన ఆచారాలు చూసిచలించి పోయాడు. భారత దేశాన్ని, హిందు సమాజాన్ని జాగృత పరచాలని సంకల్పించి ఎన్నో పురోగామి సంస్కరణలు చేపట్టాడు. అందులో భాగంగా సతి, బాల్య వివాహాలు, అంటరానితనం, వరకట్న దురాచారాన్ని బహిష్కరించాడు. స్త్రీ విద్య పరిచయం చేసాడు. మేడంకామా, గురుదత్ విద్యార్థి, వినాయక్ దామోదర్ సావర్కార్, లాలా హర్‌దయాళ్, మదన్‌లాల్ ధింగ్రా, రాంప్రసాద్ బిస్మల్, మాహాదేవ గోవిందరనడే, స్వామి శ్రద్ధానంద, మహాత్మా హంసరాజ్, లాలా లజపతిరాయ్ తదితరులు ఈయనచే ప్రభావితులైనవారు. ఈయన రచించిన సత్యార్థ ప్రకాష్ గ్రంథం సుప్రసిద్ధమైనది. మతమార్పిడిలు చేసిన వారిని తిరిగి హిందూమతంలోకి రప్పించడానికి శుద్ధిఉద్యమాన్ని ప్రారంభించారు. 30 అక్టోబరు, 1883న దయానంద సరస్వతి మరణించారు.

## రంగరాజన్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి ఫిబ్రవరి 11, చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి హనుమంతరావు మంగళవారం పరామర్శించారు. అయన ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసారు. దాడి ఘటనను అడిగి తెలుసుకున్నారు.మహేందర్ రెడ్డి మాట్లాడెఉతూ దేవుని పేరు, రాముని పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరం. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగరాజన్ పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నాం. రాముని పేరు పై దాడులు చేస్తే సహించేది లేదు. నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచమని ఆదేశిస్తున్నామని అన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న కాళేశ్వర జలాలు...

**కాల్వల వద్ద ఆనందం తో పరవశించిన హరీష్ రావు.**

సిద్దిపేట,ఫిబ్రవరి 11, చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు, కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తరువాత మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖి చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధర లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.సన్ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర (ఓూఖ) కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్ రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్లైన్లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. కాళే శ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలా లకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కెసిఆర్ గారి దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్ రావు గుర్తు చేశారు.

## మా దగ్గర నియంత్రణ లో పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలి: శాసనసభ్యులు



శ్రీకాకుళం(విజయ సారథి):మాదకద్రవ్యాల వైపు యువత చెడు మార్గానికి వెళ్లకుండా ఎన్ని చర్యలు చేపట్టినప్పటికీ గంజాయి వంటి మత్తు పదార్థాలు మార్కెట్లో సరఫరా కావడం ఆశ్చర్యంగా ఉందని ఇటువంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలను నియంత్రించడానికి పోలీసు వ్యవస్థ గట్టి చర్యలు తీసుకోవాలని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్లో మంగళవారం పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా పరిశీలిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ఉన్న ఇద్దరు యువకులను శాసనసభ్యులు పట్టుకున్నారు. వారిని ఆరా తీయగా గంజాయి సేవించి ఉన్నట్లుగా గుర్తించారని దీనిపై తక్షణ చర్యలకు పోలీసులకు సమాచారం ఇచ్చామని తెలిపారు. పట్టణంలోని యువత ఇటువంటి చెడు వ్యసనాలకి బానిసవుతున్నారని పోలీసు వ్యవస్థ సంకల్పం పేరుతో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని అయినప్పటికీ ఇంకా మార్పు రావట్లేదని తెలిపారు. ప్రజలు అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను గుర్తించాలని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు స్థానిక ఎమ్మెల్యే స్వయంగా గంజాయి వ్యక్తులను పట్టుకోవడం అందరికీ ఆశ్చర్యం గురిచేసింది ఇటువంటి చర్యలు ఏ ప్రజా నాయకులు చేయలేరని ప్రజలు అంటున్నారు. ప్రజల మధ్య ఉన్న నాయకులకు ఇటువంటి సాధ్యమవుతాయ ని స్థానికులు అంటున్నారు. యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.2,458.84 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుంది:రాష్ట్ర మంత్రి టి.జి భరత్



బెంగళూరు/కర్నూలు(విజయ సారథి): 2025- ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అని చెప్పారు. ఈ ఒప్పందాలు సమిష్టిగా రూ. 2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతేకాకుండా 8వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రక్షణ తయారీలో కీలకమైన హెచ్‌ఎఫ్ సిఎల్, స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్‌లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బెంగుళూరులో పరిశ్రమలు ఒ వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారికంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డా,ఎన్ యువరాజ్, ఐఏఎస్, ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు,వాణిజ్యం,ఆహార ప్రాసెసింగ్ శాఖ, ఐటిఈ, సి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పెట్టుబడి భారతదేశంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుంది. పెట్టుబడిదారుల-స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు వ్యూహాత్మక స్థానంతో రాష్ట్రం ప్రపంచ మరియు దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉంది. ఈ సహకారాలు సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయి. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి మరియు బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరుస్తాయి. భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు రక్షణ వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్‌ను కీలకంగా ఉ ంచుతుంది. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో ఆంధ్రప్రదేశ్ భారీ రక్షణ పెట్టుబడులను పొందిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయన్నారు.

## జగన్ లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలి

### లోక్‌సభలో ఎంపి సిఎం రమేశ్ ప్రస్తావన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11: వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని అనకాపల్లి భాజపా ఎంపీ సీఎం రమేశ్ డిమాండ్ చేశారు. మద్యం అంశంపై లోక్‌సభ జీరో అవర్‌లో సీఎం రమేశ్ ప్రస్తావించారు. వైకాపా హయాంలో దిల్లీని మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ స్కామ్ పదిరెట్లు పెద్దదన్నారు.

# ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి భద్రతా చర్యలు తీసుకోవాలి

### జాతీయ రహదారులపై యాక్సిడెంట్ స్పాట్ లలో నిబంధనల ప్రకారం కచ్చితంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా






కర్నూలు(విజయ సారథి): ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు మానవతా కోణంలో ఆలోచించి సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవే ల్లో నిబంధనల ప్రకారం సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ తదితర చర్యలు తీసుకున్నారా లేదా అన్ని జాతీయ రహదారులపై సంబంధిత శాఖల అధికారుల టీమ్ తో వెళ్లి పరిశీలించాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు..వారం, పది రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..నిబంధనల ప్రకారం చర్యలు లేకుంటే, వాటిని ఏర్పాటు చేసేలా నేషనల్ హైవే ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.. ఇప్పటి వరకు నేషనల్ హైవే ల పై 37 బ్లాక్ స్పాట్లలో ఏర్పాటుచేసిన సైన్ బోర్డులు రంబుల్స్ ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్లు తదితర చర్యలకు సంబంధించిన ఫోటోలను పంపించాలని కలెక్టర్ ఆదేశించారు..నేషనల్ హైవే రహదారుల్లో భద్రతా చర్యలు తీసుకుంటున్న విధంగా ఆర్ అండ్ బి రోడ్లసి జరిగే ఆక్సిడెంట్ స్పాట్ ప్రదేశాల్లో కూడా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..కోడుమూరు రోడ్ లో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటి నివారణకు ఏమి చేయగలమో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు.ప్రతి నెలా సమావేశానికి వచ్చే ముందు రహదారుల భద్రత కు సంబంధించి మరమ్మత్తులు ఎక్కడ చేయాలి, మన పరిధిలో చేయగలిగినవి ఏవి, ఏ పనులు చేపట్టాలి అన్న పూర్తి వివరాలతో, సరైన అంచనా నివేదికలతో రావాలని కలెక్టర్ ఆర్ అండ్ ఎస్ ఈ ని ఆదేశించారు.. యాక్సిడెంట్ కేసులు ఎక్కువగా జరుగుతున్నాయని, ర్యాష్ డ్రైవింగ్ తదితర అంశాలపై వీడియో లు రూపొందించి కళాశాలల్లో విద్యార్థులకు ప్రదర్శించి చూపాలని కలెక్టర్ డిటీసీ ని ఆదేశించారు. యువతకు అవగాహన కల్పించే విధంగా విరివిగా అవగాహనా సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు.. హిట్ అండ్ రన్ కి సంబంధించి పెండింగ్ లో ఉ న్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు, గ్రిల్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు.. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర అప్రోచ్ రోడ్డు కు సంబంధించి త్వరితగతిన భూసేకరణ ను పూర్తి చేయాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి 6.5 కి.మీ ల కోసం భూ సేకరణ కి ఎంత ఖర్చు అవుతుందో నివేదిక సమర్పించాలని కలెక్టర్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. సూరత్ హైవే రోడ్డు పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని కలెక్టర్ సంబంధిత ఎన్ హెచ్ పిడి ని అడిగి తెలుసుకున్నారు.. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.. ఇందుకు సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. రాజ్ విహార్ వద్ద శాటిలైట్ బస్ స్టాండ్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు.. నేషనల్ హైవే ల పై సిటీ స్టార్టింగ్ ప్లేస్ నుండి సీ సీ కెమెరా లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు..ఎక్కడ ఏర్పాటు చేయాలో వివరాలు ఇస్తామని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు తెలిపారు.. నేషనల్ హై వే ల పై కొన్ని బ్లింకర్ లు లేవని, డార్క్ గా ఉందని, మల్టీ కలర్ బ్లింకర్ లు ఏర్పాటు చేయాలని, అదే విధంగా రేడియం, జిగ్ జాగ్ లను ఏర్పాటు చేయాలని ఎస్పీ నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే లలో రోడ్ సైడ్ లో వాహనాలు ఆపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ట్రాఫిక్ పోలీసులతో పాటు నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనాల ద్వారా కూడా రోడ్ సైడ్ వాహనాలను ఆపకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ నేషనల్ హైవే అధికారులకు సూచించారు.. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయకు నివాళులర్పించిన బిజెపి నాయకులు



శ్రీకాకుళం(విజయ సారథి):భారతీయ జనతా పార్టీ పూర్వ రూపమైన జన సంఘ్ సిద్ధాంత కర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా, బిజెపి శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వర రావు అధ్వర్యంలో బిజెపి నాయకులు, దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అర్పించారు. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతమైన ఏకాత్మా మానవతావాదం, అంత్యోదయ బిజెపిలో ప్రతి కార్యకర్త పాటించాలని, వీరి వర్ధంతిని పార్టీ సమర్పణ దివస్ గా పాటిస్తుందని సిరిపురం తేజేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వర రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జి, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉ మామహేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధి, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బైపల్లి రాజేశ్వరి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు దన్నాన మదన్, శ్రీకాకుళం వెస్ట్ మండలం అధ్యక్షుడు చింతాడ భూషణ రావు, చాగలమర్రి లక్ష్మీనారాయణ, బడే తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితమైన బ్రౌజింగ్ పై అవగాహన కోసమే.. "సేఫర్ ఇంటర్నెట్ డే"

కడప, ఫిబ్రవరి 11 : అన్ని రంగాల్లో సురక్షితమైన ఇంటర్నెట్ బ్రౌజింగ్ ను ప్రోత్సహించడానికి "సేఫర్ ఇంటర్నెట్ డే" ని విశ్వ వ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతోందని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. మంగళవారం (ఫిబ్రవరి 11న) "సేఫర్ ఇంటర్నెట్ డే" సందర్భంగా.. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఎన్.ఐ.సి. ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులకు ఒక్క రోజు వర్క్ షాపుకు.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ఈ "సేఫర్ ఇంటర్నెట్ డే" దినోత్సవాన్ని జరుపుకోవడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మన మన దైనందిన జీవితంలో ఇంటర్నెట్ వాడకం ఒక భాగం అయిపోయిందని.. ఈ నేపథ్యంలో ఇంటర్నెట్ ద్వారా చాలామంది ఎన్నో విధాలుగా ప్రలోభాలకు లోను కావడం, హ్యాకర్స్ ద్వారా మన వ్యక్తిగత సమాచారాన్ని కూడా ఇతరులకు చేరవేయడం, సొసైటీ పరంగా, ఆర్థికంగా ఎన్నో నష్టాలను చవిచూస్తున్నారన్నారు. ఏ ఒక్కరూ ఆన్ లైన్ మోసాలకు లోను కాకుండా, సైబర్ నేరాలకు గురి కాకుండా.. మనవైపు నుండి అన్ని రకాలుగా సైబర్ సెక్యూరిటీ భద్రతలను పాటించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా.. రోజువారీ జీవితంలో ఇంటర్నెట్ వాడకం, ఇంటర్నెట్ సేఫ్టీ, సైబర్ నేరాలు, బెదిరింపులు, సైబర్ స్వచ్ఛీకరణ పద్ధతులు, సైబర్-క్రైమ్స్ ఫిర్యాదులను టోల్ ఫ్రీ నెంబర్ -1930 ద్వారా ఎలా నివేదించాలి, అనే అంశాలతో పాటు. డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. స్టే సేఫ్ ఆన్లైన్.ఇన్ వెబ్ సైట్ ద్వారా సురక్షితంగా ఆన్‌లైన్ వాడకంపై అవగాహన పెంచుకునే విధాలు, ఆన్‌లైన్ భద్రతా పోర్ట్‌ఫోలియోను విస్తరించడానికి ఏమి చేయాలి ? ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ల బ్రౌజింగ్, ఈ-ఆఫీస్ నిర్వహణ, బ్యాంకింగ్, సోషల్ మీడియా యాప్స్ నిర్వహణ సమయంలో సైబర్ నేరగాళ్ల నుండి సురక్షితంగా ఇంటర్నెట్ వినియోగించడం ఎలా ? అన్న అంశాలపై డీఐఓ డా,విజయ్ కుమార్.. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అన్ని శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శ్రీశైల మహా క్షేత్రానికి కాలినడకన వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు

### అటవీ మార్గంలో గుర్తించిన 12 ప్రదేశాల్లో మౌలిక వసతులు

శ్రీశైలం/నంద్యాల(విజయ సారథి)మహాశివరాత్రి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రానికి లక్షలాది భక్తులు కాలినడకన వస్తున్న నేపథ్యంలో అటవీ మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం శ్రీశైలంలోని కైలాస ద్వారం నుండి అటవీ మార్గంలోని తుమ్మల బైలు, పెచ్చేరువు, నాగులూటి గూడెం, వెంకటాపురం వరకు ప్రయాణిస్తూ ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్న అంశాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె. శ్రీనివాసరావు, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ తదితరులు కలెక్టర్ వెంట ఉ న్నారు. తుమ్మలబైలు నుండి పెచ్చేరువుకు వెళ్ళే అటవీ మార్గంలో పెద్ద పులి పాద ముద్రలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత వివరాలను అటవీ సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వెంకటాపురం నుండి కైలాస ద్వారం వరకు 46 కిలోమీటర్ల మార్గంలో భక్తులు కాలినడకన ప్రయాణించాల్సి ఉంటుందని ఈ మేరకు గుర్తించిన 12 ప్రదేశాల్లో భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, షేడ్, భోజన వసతి, వైద్య సదుపాయం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రధానంగా భక్తులు కాలినడకన ప్రయాణించే అటవీ మార్గమంతా కోర్ కోర్ టైగర్ రిజర్వ్ ప్రాజెక్ట్ క్రిందకు వస్తున్న నేపథ్యంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత కూడా మనందరిపై ఉందన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు ప్రధానంగా నీటి అవసరం ఉంటుందని 2 లీటర్లు, 5 లీటర్ల క్యాన్లలో నీటిని తీసుకువెళ్లేందుకు అటవీ సిబ్బంది అనుమతి ఇస్తున్నారని... తీసుకెళ్లిన పదార్థాలను ఎక్కడంటే అక్కడ పారేయకుండా ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేసేలా భక్తులకు సూచనలు ఇస్తున్నామన్నారు. అటవీ మార్గంలో భక్తులు అస్వస్థతకు గురైతే వారిని ఏ విధంగా బయటికి తీసుకువచ్చి వైద్యం అందించేందుకు అవసరమైన అంబులెన్సులు, ఇతర వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకునేలా వైద్య సిబ్బందికి ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం మహా క్షేత్రానికి వచ్చే భక్తులు శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేసేందుకు సోమవారమే మంత్రుల బృందం సమీక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేసిందని కలెక్టర్ తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దాదాపు 8 నుండి 10 లక్షల మంది భక్తులు నేపథ్యంలో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా పటిష్ట ప్రణాళిక రూపొందించుకుని ఆ మేరకు వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com